www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్    సంపుటి : 16    సంచిక : 226 సోమవారం, మే 11, 2026 , పేజీలు - 12    వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400






# విజయ్ అను నేను..

## - తమిళనాడు సిఎంగా ప్రమాణ స్వీకారం

● తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం ● రాహుల్ గాంధీ, పలువురు ప్రముఖులు హాజరు ● ఉచిత విద్యుత్‌కు తొలి సంతకం

**చెన్నై,మే 10:** తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా తమిళ వ్రెటి కజగం (టివికె) అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని జవహరలాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆదివారం ఉదయం పది గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.. విజయ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. విజయ్ ప్రమాణస్వీకారాన్ని మొదలు పెట్టగానే ఆయన అభిమానులు, టివికె కార్యకర్తలు, మద్దతుదారులు ఒక్కసారిగా కేరింతలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, విజయ్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. టివికె కార్యకర్తలు, విజయ్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి రావడంతో ఇండోర్ స్టేడియంలో పండుగ వాతావరణం కనిపించింది. **ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం** సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ మూడు ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేశారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై మొదటి సంతకం చేశారు. ఈ మేరకు ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. మిగతా2లో...

## పెట్రోల్, డీజిల్ వాడకం
# తగ్గించండి
### - ప్రధాని నరేంద్ర మోడీ



**హైదరాబాద్, మే 10:** హైదరాబాద్ పర్యటనలో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ దేశ ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఇంధన వినియోగం, విదేశీ మారక ద్రవ్యం ఆదా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించండి అంటూ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో, దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా పెట్రోల్, డీజిల్‌ను పరిమితంగా వినియోగించాలని ప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సొంత వాహనాల కంటే వీలైనంత వరకు మెట్రో రైళ్లు, బస్సులు వంటి ప్రజారవాణా వ్యవస్థలను ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ హితమైన, పొదుపైన ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలని కోరారు. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలన్నారు. ఆఫీసులకు వెళ్లడం తగ్గించి, వీలైనంత వరకు 'వర్క్‌ఫ్రమ్ హోమ్', 'ఆన్‌లైన్ మీటింగ్‌లు' నిర్వహించుకోవాలని సూచించారు. ఇది ఇంధన ఆదాకు ఎంతగానో మిగతా2లో...

## పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు
# ప్రధాని మోదీ..





**హైదరాబాద్, మే 10:**ప్రధాని మోడీ ఎన్‌డిఎ మిత్రపక్షాలను మచ్చిక చేసుకుంటున్నారు. అందుకోసం ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవడం లేదు. అధికారిక పర్యటనల్లో కూడా సహజశైలికి భిన్నంగా వ్యవహరిస్తూ నేతల ఇళ్లకు వెళ్లి మరీ ప్రసన్నం చేసుకుంటున్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ... అధికారిక కార్యక్రమాల అనంతరం హైటెక్ సిటీ సమీపంలో తన కార్పొరేట్ మిత్రుడి ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా2లో...

## అభివృద్ధిపై అందరం
# దృష్టి పెట్టాలి
### - సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 10:** తెలంగాణను నెంబరు వన్ చేయడమే తమ లక్ష్యమని.. తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.పీఎం మోడీ హైదరాబాద్ ఆదివారం హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంవోత్సవాలు చేశారు ప్రధాని మోడీ.ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..

మిగతా2లో...

## ఈ ఏడాది యధావిధిగా
# ఇంటర్ అడ్మిషన్లు

● పాఠశాల విద్యపై శాసనసభలో చర్చించాకే నిర్ణయం : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మే 10:**
ఈ ఏడాది యధావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై ఆయన ఆదివారం సంబంధిత అధికారులతో సమీక్ష?ంచారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, విలీన ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకూడదని పాత పద్ధతిలో అడ్మిషన్లు చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ఈలో తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలనీ, ఫలితంగా మిగతా2లో...

## రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో
# అల్పపీడనం

● ఏపీ తీరంపై వాతావరణ మార్పులు... రెండు రోజుల్లో అల్పపీడనం
● నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం
● మన్నార్ గల్ఫ్ వద్ద కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
● ఆంధ్రప్రదేశ్ తీర ప్రాతం వరకు విస్తరించిన వాతావరణ ద్రోణి



**హైదరాబాద్, మే 10:**బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడటానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. రాబోయే 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అమరావతి వాతావరణ విభాగం అధికారులు తెలిపారు. మన్నార్ గల్ఫ్, దానిని ఆనుకుని ఉన్న శ్రీలంక పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతోనే ఈ అల్పపీడనం ఏర్పడనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి స్థిరంగా కొనసాగుతోంది. ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.మరోవైపు, మధ్య, ఎగువ స్థాయి పశ్చిమ గాలుల్లో కొనసాగుతున్న ద్రోణి కోస్తాంధ్రపై ప్రభావం చూపుతోంది. సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ద్రోణి... ఈశాన్య బీహార్ నుంచి జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లోని మధ్య భాగాల వరకు విస్తరించి ఉంది. ఈ రెండు వాతా వరణ వ్యవస్థల ప్రభావంతో రానున్న రోజుల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.




## హార్ముజ్ ప్రతిపాదనపై అనిశ్చితి

ఇరాన్ స్పందన కోసం అమెరికా నిరీక్షణ
పశ్చిమ ఆసియా శాంతి చర్చలు ముమ్మరం
అమెరికా, ఇరాన్ ఘర్షణ చాలా క్లిష్టమైనది
అణ్వాయుధాల కోసం టెహ్రాన్ ప్రయత్నిస్తున్నట్టు ఆధారాలు లేవు: పుతిన్




## తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది: రాంచంద్రరావు

సోమవారం, మే 11, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# విజయ్ అను నేను..

(మొదటి పేజీ తరువాయి)

యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్, మహిళల రక్షణకు 'సింగప్పన్' ర్యాపిడ్ రెస్పాన్స్ ఫోర్స్ ఫైళ్లపై కూడా విజయ్ సంతకాలు పెట్టారు. ఈ సందర్భంగా విజయ్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు. **గుర్తుంచుకోండి.. ఒక్క పైసా తినను** విజయ్ తన ప్రసంగంలో పలు కీలక విషయాలను ప్రస్తావించారు. తమిళనాడులో ప్రజాప్రభుత్వం వచ్చిందని చెప్పారు. సామాజిక, లౌకిక, న్యాయశకం మొదలైందని తెలిపారు. డైరెక్టర్ కుమారుడు నేడు సిఎం అయ్యాడనీ, తాను ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయికి వచ్చానని విజయ్ చెప్పారు. తనను ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారనీ, హామీల అమలుకు కొంత సమయం ఇవ్వాలని విజయ్ ఈ సందర్భంగా కోరారు. "గుర్తుంచుకోండి.. విజయ్ ఒక్క పైసా కూడా ప్రభుత్వ సొమ్ము తినడు. నాకు ఆ అవసరం లేదు. నేను తప్పు చేయను. నా చుట్టూ ఉన్నవారిని చేయని వ్వను" అని అన్నారు. విద్యార్థుల కోసం విజయ్ మామ అన్నీ మంచి పనులే చేస్తాడని ఆయన హామీ ఇచ్చారు. ఒక్కటే పవర్ సెంటర్ అని, అది విజయ్ అని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. **ప్రధాని సహా పలువురు శుభాకాంక్షలు** తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టివికె అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్ కు ప్రధాని నరేంద్రమోడీసహా పలువురు నేతలు అభినందనలు తెలిపారు. విజయ్ పరిపాలన అద్భుతంగా సాగాలని, కేంద్ర ప్రబుత్వం తరపున పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు. **సిపిఎం అభినందనలు** సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి ఆదివారం ఎక్స్ వేదికగా సిఎం విజయ్ కు అభినందనలు తెలిపారు. "తమిళనాడు ముఖ్యమ ంత్రిగా బాధ్యతలు చేపట్టిన తమిళగ వెట్రి కజగం (టివికె) అధ్యక్షుడు తిరు సి. జోసెఫ్ విజయ్ కు అభినందనలు. లౌకికవాదం, ప్రజా సంక్షేమం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం సూత్రాలను నిలబెడుతుందని, తమిళనాడు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తూ.. మీకు, మీ ప్రభుత్వానికి శుభాకాంక్షలు " అని పేర్కొన్నారు. **ప్రారంభంలో 'తమిళ మాతృవందనం' సాంప్రదాయం కొనసాగుతుంది: మంత్రి ఆధవ్ అర్జున** తమిళనాడులో, 'తమిళ తాయ్ వాళ్తు'ను మూడవ గీతంగా ఆలపించడం టివికె నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాదని మంత్రి అధవ్ అర్జున్ పేర్కొన్నారు. ప్రారంభంలో తమిళ తాయ్ వాళ్తు పాడాలని గవర్నర్ కార్యాలయాన్ని కోరామని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఒక కొత్త సర్క్యులర్ ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందని తమకు తెలియజేశారని తెలిపారు. అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ తాయ్ వాళ్తు' (తమిళ మాతృ వందనం), చివరలో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందని తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున ఆదివారం ఎక్స్ లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని మంత్రివర్గ ప్రమాణ స్వీకారంలో మొదట 'వందేమాతరం', ఆ తర్వాత జాతీయ గీతం, చివరగా 'తమిళ తాయ్ వాళ్తు' ఆలపించిన నేపథ్యంలో మంత్రి ఆధవ్ అర్జున ఈ ప్రకటన చేశారు. **టీవీకే మంత్రులు :** ఎన్. ఆనంద్ (టి. నగర్ నియోజకవర్గం) ఆధవ్ అర్జున (విల్లివాక్కం) కె.జి. అరుణ్‌రాజ్ (తిరుచెంగోడు) కె.ఎ. సెంగోట్టయన్ (గోబిచెట్టిపాళయం) పి. వెంకటర మణన్ (మైలాపూర్) సి.టి.ఆర్. నిర్మల్‌కుమార్ (తిరుప్పరంకుంద్రం) ఎ. రాజ్మోహన్ (ఎగ్మోర్) టి.కె. ప్రభు (కరైకుడి) ఎస్. కీర్తన (శివకాశి)

# ఈ ఏడాది యధావిధిగా ఇంటర్ అడ్మిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

డ్రాపౌట్స్ గణనీయంగా తగ్గుతాయని తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. 'సీబీఎస్‌ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొందన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పాత పద్ధతిలోనే కొనసాగాలని సర్కార్ నిర్ణయించిందని సీఎం తెలిపారు. విలీనంతో ముడిపడిన సాంకేతిక సమస్యలను అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా పాల్గొన్నారు.

# హార్ముజ్ ప్రతిపాదనపై అనిశ్చితి

**టెహ్రాన్, మే 10:** పశ్చిమ ఆసియాలో రెండు నెలలకు పైగా కొనసాగుతున్న సంఘర్షణను ముగించేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శనివారం హార్ముజ్ జలసంధి పరిసరాల్లో ఉద్రిక్తతలు స్వల్పంగా తగ్గిన సంకేతాలు కనిపించాయి. ఈ సంఘర్షణను అంతం చేసే లక్ష్యంతో అమెరికా ముందుకు తెచ్చిన కొత్త శాంతి ప్రతిపాదనపై ఇరాన్ స్పందన కోసం అంతర్జాతీయ సమాజం ఇప్పుడు నిశితంగా గమనిస్తోంది. వాషింగ్టన్ ప్రతిపాదనకు ఇరాన్ త్వరలోనే స్పందిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, టెహ్రాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. ఈలోగా, పశ్చిమ ఆసియాలో ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక స్థిరత్వంపై చర్చించేం దుకు రూబియో మయామిలో మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ అల్ థానీతో సమావేశమయ్యారు. ఒక ముఖ్యమైన పరిణామంలో, ఖతార్ నుంచి పాకిస్థాన్‌కు వెళ్తున్న ఒక ఎల్‌పిజి గ్యాస్ ట్యాంకర్ శనివారం హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించింది. సంఘర్ష ణ ప్రారంభమైనప్పటి నుంచి ఇలా జరగడం ఇదే మొదటిసారి. మధ్యవర్తిత్వ ప్రయత్నాల్లో పాలుపంచుకుంటున్న దేశాలతో విశ్వాసాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగానే ఇరాన్ ఈ ప్రయాణానికి అనుమతి ఇచ్చిందని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరియు ఇంధన మార్కెట్లపై దీని ప్రభావం పెరుగుతున్నందున, ఈ సంఘర్షణను ముగించాలని అన్ని పక్షాలపై ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతోంది. శాంతి చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఈ ప్రాంతంలో చెదురుమదురు ఘర్షణలు జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఇరాన్ ఓడరేవులోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న రెండు నౌకలను అమెరికా యుద్ధ విమానాలు అడ్డగించి వెనక్కి పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు, శుక్రవారం ఇరాన్ నుండి ప్రయోగించిన క్షిపణులు , డ్రోన్‌లను తాము అడ్డుకున్నామని, ఈ దాడిలో ముగ్గురు గాయపడ్డారని యూఏఈ పేర్కొంది.

**అమెరికా నౌకలపై క్షిపణులు గురిపెట్టాం దాడులు చేస్తే తీవ్ర ప్రతీకారం : ఐఆర్‌జీసీ వార్నింగ్**

ఇరాన్ చమురు ట్యాంకర్లు, వాణిజ్య నౌకలపై ఎలాంటి దాడి జరిగినా పశ్చిమాసియా అమెరికా స్థావరాలపై, శత్రు నౌకలపై భారీ ప్రతిదాడి ఉంటుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్ జీసీ) నావికాదళం హెచ్చరించింది. శుక్రవారం రెండు ఇరాన్ చమురుట్యాంకర్లపై అమెరికా దాడి చేసిన నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వ టీవీ ద్వారా నౌకాదళం ఈ హెచ్చరిక చేసింది. అయితే ఇరాన్ ఓడరేవుల వద్ద తాము విధించిన దిగ్బంధనాన్ని ఉల్లం ఘించేందుకు యత్నించిన రెండు ఇరాన్ ట్యాంకర్లను శుక్రవారం నిలిపివేసినట్లు అమెరికా సైన్యం తెలిపింది. దానికి కొన్నిగంటల ముందు మూడు యుద్ధనౌకలపై దాడులను తిప్పికొట్టామని పేర్కొంది. జలసంధిలోని ఇరాన్ సైనిక స్థావరాలపై దాడులు చేశామని అమెరికా సైన్యం వెల్లడించింది. యుద్ధం ముగించడానికి అమెరికా చేసిన ప్రతిపాదనలపై ఇరాన్ స్పందన కోసం ట్రంప్ సర్కార్ ఎదురుచూస్తోంది. హార్ము జ్ జలసంధిని తెరవాలని టెహ్రాన్ అణు కార్యక్రమం నిలిపివేయాలనే అంశాలపై టెహ్రాన్‌కు అమెరికా కొన్ని ప్రతిపాదనలు చేసింది. వీటిపై ఇరాన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. మరోవైపు సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని ఇరాన్ ఉన్నతాధికారి చెప్పారు. యుద్ధం ప్రారంభంలో జరిగిన దాడుల్లో మొజ్తబా మోకాలు, వెన్నుకు గాయాలు అయ్యాయని అవి చాలావరకు నయమయ్యాయని తెలిపారు

# నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.. వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్

**హైదరాబాద్, మే 10:** జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ.. తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కంటతడిపెట్టుకున్నారు. తాము సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నామని అన్నారు. తమ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. బండి సంజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. జై శ్రీరామ్ నినాదమే మాలో పోరాటపటిమ నింపింది. జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. పార్టీకి తలవంపులు తెచ్చే పనులు నేను చేయను. రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భయపడడానికి నేను



ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?'..'రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పోరాడాలి. మోదీ లేనిదే తెలంగాణలో ప్రభుత్వం నడవదు. బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదు. 300 మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం చేశారు. కేరళలోనూ బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. నిధులు ఇచ్చేది మనం.. అభివృద్ధి చేసేదీ మనమే' అని అన్నారు.

# పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించండి

(మొదటి పేజీ తరువాయి)

తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మోడీ నొక్కి చెప్పారు. ప్రస్తుతం బంగారం ధరలు విపరీతంగా పెరిగాయని, దేశ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని కనీసం ఏడాది పాటు ప్రజలు బంగారం కొనడం ఆపివేయాలని కోరారు. గతంలో యుద్ధ సమయాల్లో దేశం కోసం ప్రజలు బంగారం దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే దేశంలో రాగి (జశీజూజూవతీ) కొరత తీవ్రంగా ఉందని, వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. క్లిష్ట పరిస్థితుల్లో మధ్యతరగతి ప్రజలు తమ ఖర్చులను నియంత్రించుకోవాలని ప్రధాని కోరారు. ఆడంబరాలు వద్దని, అనవసరమైన దుబారా ఖర్చులు, ఆడంబరాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ..

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు నివాసానికి వెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్‌డ మోడీకి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు కుటుంబ సభ్యులను పలకరించి కుశల ప్రశ్నలు అడిగిన మోడీడ చంద్రబాబుతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం ఇరువురు సుమారు గంటకుపైగా పలు అంశాలపై చర్చించుకున్నారు. ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షాల సహకారం, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అనుసరించిన రాజకీయ వ్యూహాలను మోడీ చంద్రబాబు వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. తమిళనాడులో విజయ్ పార్టీకి వచ్చిన ప్రజాదరణపై కూడా చర్చ జరిగింది. ప్రధానంగా దక్షిణాదిలో ఎన్‌డిఎ బలం పెంచుకోవడంతోపాటు స్వతంత్రంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఏవిధంగా గాలం వేయాలనే దానిపై కూడా ఇరువురు సమాలోచనలు చేసినట్లు సమాచారం. తెలంగాణలో టిడిపి బలం గతంలో కంటే మెరుగుపడిందని, తెలంగాణలో బిజెపికి ప్రజాదారణ పెరుగుతోందని, ఇకపై తెలంగాణపై దృష్టి కేంద్రీకరిస్తామని, అందుకు సహకరించాలని చంద్రబాబుని మోడీ కోరినట్టు తెలిసింది. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని ప్రజాదరణ పొంది ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందంటూ మోడీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు, ప్రభుత్వ ప్రాధాన్యాలను మోడీకి వివరించారు. కీలక ప్రాజెక్టులపై మాట్లాడేందుకు త్వరలో ఢిల్లీ వస్తానని తెలిపారు. అంతకు ముందు జూబ్లీహిల్స్‌లోని ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఇంటికి మోడీ వెళ్లారు. ఆయనకు పవన్ కల్యాణ్, ఆయన కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన మోడీ.. పవన్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సైనస్ సమస్య కారణంగా మైకోసర్జరీ జరిగిందని, వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నానని పవన్ తెలిపారు. తమపై అభిమానంతో ఇంటికి వచ్చినందుకు మోడీకి పవన్ కల్యాణ్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మళ్లీ కలుద్దామని చెప్పిన మోడీ అక్కడ నుంచి చంద్రబాబు ఇంటికి వెళ్లారు. అనంతరం ప్రధాని అక్కడ నుంచి నేరుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు బయల్దేరి చేరుకున్నారు. మోడీ పర్యటన నేపథ్యంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలి: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రధాని మోడీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయడమే తన లక్ష్యమని అన్నారు. తెలంగాణ విజ్ఞప్తులను మోడీ వెంటనే పరిష్కరించాలని కోరారు.

# తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది: రాంచంద్రరావు

**హైదరాబాద్, మే 10:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది పలుకుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. సభా ప్రాంగణంలో ఉన్న ప్రజలకంటే రెట్టింపు సంఖ్యలో ప్రజలు బయట ఉన్నారని, ఇది ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన ప్రధానికి రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుత స్వాగతానికి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలన నుంచి భారతదేశంలో విలీనమైన చారిత్రాత్మకమైన సెప్టెంబర్ 17నే మోడీ జన్మదినం కూడా కావడం తెలంగాణ ప్రజలకు మరింత గొప్ప భావోద్వేగ అనుబంధాన్ని కలిగిస్తోందని రాంచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశ అభివృద్ధికి దోహదపడే రూ.9,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ దేశానికి అంకితం చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ తెలంగాణ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటం జాతిని విభజించే శక్తులపై పోరాటమని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు దేశాన్ని నక్సలిజం, లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం వంటి శక్తులు భయపెట్టాయని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం నక్సలైట్ ముక్త్ భారత్, లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం ముక్త్ భారత్ దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దీనికి పూర్తి ఘనత ప్రధాని మోడీకే చెందుతుందని అన్నారు. దక్షిణాది -ఉత్తరాది పేరుతో దేశాన్ని విభజించే రాజకీయ శక్తులతో పాటు కుటుంబ పాలన పేరుతో దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ వంటి పార్టీలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

# రేపు కెసిఆర్ అధ్యక్షతన కీలక సమావేశం

**హైదరాబాద్, మే 10:** బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ అధ్యక్షతన ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఎర్రవెల్లి నివాసంలో కీలక సమావేశం జరగనున్నది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలిపక్షాల ఉప నాయకులు పాల్గొనే ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, పార్టీ ఇంఛార్జిల నియామకం సహా పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించనున్నారు.

# అవినీతి అక్రమాలకు తెలంగాణ అడ్డాగా మారింది: కిషన్‌రెడ్డి


**హైదరాబాద్, మే 10:** కాంగ్రెస్, అంతకు ముందు పాలించిన బిఆర్‌ఎస్‌ల పాలనలో తెలంగాణ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. పరేడ్‌గ్రౌండ్ సభలో ఆయన ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలపై విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో ఎనిమిది లోక్‌సభ, రెండు ఎమ్మెల్సీలు గెలిచామని చెబుతూ రానున్న ఎన్నికల నాటికి బిజెపి జెండా తెలంగాణలో ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల బిఆర్‌ఎస్ కుటుంబ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, రెండున్నరేళ్ల రేవంత్ పాలనలో తెలంగాణ తల్లి విలవిల్లాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఏదైనా హామీ ఇస్తే అమలు చేసి చూపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ముస్లిం, ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడో చెప్పారని అన్నారు. కాంగ్రెస్‌లో అసలు హిందూయిజమే లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం పాత్ర ఎంతో ఉందన్న ఆయన హైస్పీడ్ రైళ్ల నుంచి ఎన్నో రంగాల్లో కేంద్రం లక్షల కోట్ల నిధులు ఇవ్వడం వల్ల అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఇంకా సన్నబియ్యం సరఫరాలో 80 శాతం కేంద్ర నిధులు ఉన్నాయని గుర్తు చేశారు.

# పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు




**ములుగు జిల్లా ప్రతినిధి మే 10 (పీపుల్స్ న్యూస్ ):**ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలందిస్తున్న ఆయనకు అభిమానులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు అందజేశారు. న్యాయం, నిజాయితీతో విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు లభించాలని కోరారు.పేరూరు ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పాత్ర ప్రశంసనీయమని స్థానికులు అన్నారు. మీ నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందాలని ఆకాంక్షించారు.మీరు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన వధు వరులను ఆశీర్వదించిన బండ్రు శోభారాణి



**యాదాద్రి భువనగిరి, మే 10 (పీపుల్స్ న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో జరిగిన కోక్కలకొండ అరుణ -- స్వర్గీయ శ్రీశైలం కుమారుడు సాయి కుమార్ - వైష్ణవి ల వివాహ వేడుకలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించారు.

# రోజూ మనం తింటున్న ఈ 5 రకాల తెల్లని ఫుడ్స్‌ను తగ్గించాల్సిందే.. ఎందుకంటే..?



రోజూ వంటగదిలో ఉపయోగించే కొన్ని తెల్లని ఆహార పదార్థాలు ఆరోగ్యానికి నెమ్మదిగా హానికరంగా మారుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో ఎక్కువగా ప్రాసెస్ చేసిన పదార్థాలు వాడడం వల్ల గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, జీర్ణకోశ సమస్యలు పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి వంటగది నుండి తప్పనిసరిగా ఈ వైట్ ఫుడ్స్ ను తొలగించాలని సూచించారు. మనం తీసుకునే ఆహారం నుండి తొలగించాల్సిన 5 వైట్ ఫుడ్స్ గురించి.. అలాగే వాటికి బదులుగా తీసుకోవాల్సిన ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల గురించి నిపుణులు వివరిస్తున్నారు.చక్కెర, మైదా..వైట్ షుగర్‌కు గుడ్‌బై చెప్పాలి. తెల్ల చక్కెర దాదాపు ప్రతి ఇంట్లో ఉండే సాధారణ పదార్థం. అయితే ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను ఒక్కసారిగా పెంచి, అలవాటు అయ్యేలా చేస్తుంది. అంతేకాకుండా ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను పెంచి గట్ హెల్త్‌ను దెబ్బతీసే అవకాశం ఉంటుంది. కనుక దీనికి బదులుగా బెల్లం, తేనె, ఖర్జూరం, కొబ్బరి చక్కెర వంటి సహజ స్వీటెనర్లను ఉపయోగించడం మంచిది. అలాగే మైదా కూడా ఆరోగ్యానికి ముప్పును కలిగిస్తుంది. మైదా లేదా వైట్ ఫ్లోర్‌లో ఫైబర్, ముఖ్యమైన పోషకాలు చాలా వరకు తొలగించబడతాయి. ఇది శరీరంలో చక్కెరలాగే ప్రవర్తించి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగంగా పెంచుతుంది. మైదాకు బదులుగా గోధుమ పిండి, మిల్లెట్స్ (సిరిధాన్యాలు), ఓట్స్ పిండి, బాదం పిండి, శనగపిండి (బేసన్) వంటివి ఉపయోగిస్తే జీర్ణక్రియ మెరుగుపడి ఎక్కువసేపు తృప్తిగా ఉండే అవకాశం ఉంటుంది.ఉప్పు, రిఫైన్డ్ ఆయిల్స్..రిఫైన్డ్ ఉప్పు వాడకాన్ని కూడా తగ్గించాలి. సాధారణ టేబుల్ సాల్ట్‌లో సహజ ఖనిజాలు తొలగించబడతాయి. అలాగే ఇందులో కొన్ని రసాయనాలు కూడా ఉండే అవకాశం ఉంటుంది. తెల్ల ఉప్పుకు దీనికి బదులుగా రాక్ సాల్ట్, హిమాలయన్ పింక్ సాల్ట్, సహజంగా ఎండబెట్టిన సముద్ర ఉప్పు వంటి వాటిని వాడడం మంచిది. అంతేకాకుండా రిఫైన్డ్ ఆయిల్స్‌ను వాడడం కూడా ప్రమాదకరం. మార్కెట్‌లో లభించే అనేక రిఫైన్డ్ నూనెలు అధిక ప్రాసెసింగ్ ద్వారా తయారవుతాయి. వీటిలో ఉపయోగించే రసాయనాలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ ను పెంచే అవకాశం ఉంటుంది. అందువల్ల కోల్డ్-ప్రెస్డ్ ఆయిల్స్, నెయ్యి, కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను వాడాలి.తెల్లని బియ్యం..పాలిష్ చేసిన తెల్ల బియ్యాన్ని ఉపయోగించడం కూడా అంత మంచిది కాదు. తెల్ల బియ్యాన్ని ఎక్కువగా ప్రాసెస్ చేయడం వల్ల పోషక విలువలు తగ్గిపోతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరుగుతాయి. దీనికి బదులుగా బ్రౌన్ రైస్, రెడ్ రైస్, బ్లాక్ రైస్, మిల్లెట్స్ వంటి ధాన్యాలను తీసుకుంటే ఎక్కువ ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. ఈ విధంగా వంటింట్లో ఉండే ఈ 5 రకాల వైట్ ఫుడ్స్ ను ఎంత తక్కువగా తీసుకుంటే అంత మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం ఎంత తెల్లగా ఉంటే, అందులోని పోషకాలు అంతగా తొలగించబడే అవకాశం ఉంటుంది. వంటగదిలో చిన్న మార్పులు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలికి బాటలు వేసుకోవచ్చు. సరైన ఆహార ఎంపికలు శరీరానికి శక్తినివ్వడమే కాకుండా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# సమాజ నిర్మాణంలో మాతృమూర్తులదే కీలక పాత్ర

**మహిళల పట్ల గౌరవం చూపాలి**
**మహిళల రక్షణకు కట్టుబడి ఉన్నాం.**
**పసర ఎస్సై తాజుద్దీన్.**





**ములుగు జిల్లా ప్రతినిధి (పీపుల్స్ న్యూస్ ):**మాతృ దినోత్సవ సందర్భంగా పస్రా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాజుద్దీన్ మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅమ్మ లేకుంటే అంతా శూన్యం. సమాజంలోని ప్రతి స్త్రీలో అమ్మత్వం ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవడం అంటే మీ మాతృమూర్తికి గౌరవం ఇచ్చినట్లేనని అన్నారు.సమాజ నిర్మాణంలో మాతృమూర్తులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. కుటుంబాన్ని, సమాజాన్ని తీర్చిద్దడంలో వారి కృషి మరువలేనిదని చెప్పారు.ఒక బిడ్డను తీర్చిద్దడమే కాదు, మంచి పౌరుడిని తయారు చేయడంలో తల్లి పాత్ర అమోఘమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తల్లిని గౌరవించాలని, జీవితాంతం ఆమె ఋణం తీర్చుకోలేమని గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజంలో మహిళలకు రక్షణ, గౌరవం కల్పించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని తెలిపారు.మహిళలపై జరిగే ఏ చిన్న నేరాన్నైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావాలంటే ఇంటి నుంచే మొదలు కావాలని, తల్లిదండ్రులే పిల్లలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.మాతృ దినోత్సవం కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజూ తల్లిని గౌరవించాలని కోరారు.సమాజంలోని మాతృమూర్తులందరికీ తన తరపున, పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందేశం స్థానికుల్లో స్ఫూర్తిని నింపిందని మండల ప్రజలు అభినందించారు.

# నేడు ఎల్.బి. స్టేడియంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 10 (పీపుల్స్ న్యూస్) :** ప్రజా పాలనలో భాగంగా నిర్వహించబడుతున్న 'విద్య ప్రత్యేక వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని, పాఠశాల విద్యాశాఖ సోమవారం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్ అన్నారు. ఈ నేపథ్యంలో ఎల్.బి. స్టేడియం పరిసర ప్రాంతాల్లోని రహదారులపై భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది.ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి, ప్రజలు సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు రవీంద్ర భారతి నుండి నాంపల్లి రహదారి, లిబర్టీ నుండి అబిడ్స్ రహదారి, బషీర్‌బాగ్ జంక్షన్ పరిసర ప్రాంతాలు, ఏఆర్ పెట్రోల్ పంప్ నుండి నాంపల్లి మార్గం, బి.జె.ఆర్ విగ్రహం నుండి అబిడ్స్ మార్గం, కావున, పౌరులు ట్రాఫిక్ సూచనలను గమనించి, ఆయా సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని కోరడమైనది. ప్రయాణ సమాచారం కోసం మా హైదరాబాద్ ట్రాఫిక్ హెల్ప్లైన్ (9010203626) అందుబాటులో ఉంటుంది. ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే మా సోషల్ మీడియా వేదికల ద్వారా (ట్విట్టర్: https://twitter.com/HYDTP , ఫేస్‌బుక్: https://facebook.com/HYDTP/) ఫిర్యాదు చేయవచ్చు. పౌరులందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.


# నిబంధనల ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

**హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 10 (పీపుల్స్ న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ తెలిపారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఈ నెల 8, 9 తేదీలలో రెండు రోజుల పాటు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై డ్రంక్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ మొత్తం 351 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరిలో 292 మంది ద్విచక్ర వాహనదారులు, 30 మంది త్రీ-వీలర్ (ఆటో) డ్రైవర్లు , 29 మంది ఫోర్-వీలర్ (కారు) తదితర వాహనాల డ్రైవర్లు ఉన్నారు. రక్తంలో ఆల్కహాల్ శాతం వివరాలు 30-50 మధ్య: (69) కేసులు, 51-100 మధ్య: (146) కేసులు, 101-150 మధ్య: (65) కేసులు, 151-200 మధ్య: (44) కేసులు, 201-250 మధ్య: (15) కేసులు 251-300 మధ్య: (7) కేసులు, 300 పైన: (5) కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేయడమైనది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ & డ్రైవ్ లో 137 మందిపై కేసులు నమోదు

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 10 (పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా137 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.113 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,18 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --105 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,18 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,14 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ ఎడీసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల






జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం లో మొత్తం198 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 04 మందికి జరిమానా, జైలు శిక్ష,04 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,190 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# కేవలం 7 రోజుల పాటు ధ్యానం చేస్తే ఎన్నో ఉపయోగాలు.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందని ఎన్నో అధ్యయనాలు ఇప్పటికే వెల్లడించాయి. ఇప్పుడు తాజాగా వెలుగులోకి వచ్చిన మరో పరిశోధన డీప్ మెడిటేషన్‌పై మరిన్ని ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టింది. కేవలం ఏడు రోజుల పాటు లోతైన ధ్యానం చేస్తే మెదడు పనితీరులో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని ఈ అధ్యయనం చెబుతోంది. ముఖ్యంగా మెదడు నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడటంతోపాటు రక్త సంబంధిత జీవక్రియలపై కూడా దీని ప్రభావం ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్‌డియాగో నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం, ధ్యానం, మైండ్-బాడీ టెక్నిక్స్ కలిపి చేసిన ఏడు రోజుల ప్రత్యేక కార్యక్రమం మెదడు కార్యకలాపాలు, శరీర జీవక్రియలలో కొలిచే స్థాయిలో మార్పులు తీసుకువచ్చిందని గుర్తించారు. ఈ ఫలితాలను కమ్యూనికేషన్స్ బయాలజీ జర్నల్‌లో ప్రచురించారు రోగ నిరోధక వ్యవస్థ చురుగ్గా..పరిశోధనలో పాల్గొన్న వారిలో మెదడు నాడీ వ్యవస్థలో కొత్త మార్పులు కనిపించాయని, దీని ద్వారా న్యూరోప్లాస్టిసిటీ సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంటే మెదడు కొత్త అనుభవాలకు అనుగుణంగా తన పనితీరును మార్చుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ అధ్యయనంలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ధ్యానం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థ కూడా చురుకుగా మారిందని గుర్తించారు. అలాగే సహజసిద్ధమైన నొప్పి నివారణ రసాయనాల ఉత్పత్తి కూడా పెరిగినట్లు వెల్లడించారు. దీని వల్ల శారీరక,మానసిక ఆరోగ్యంపై సానుకూల



ప్రభావం ఉండే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. ధ్యానం కేవలం ఒత్తిడి తగ్గించే ప్రక్రియ మాత్రమే కాదని, అది మెదడు వాస్తవాలను గ్రహించే విధానాన్నే మార్చగలదని పరిశోధకులు తెలిపారు. ఈ మార్పులను మెదడు, రక్త పరీక్షల ద్వారా నేరుగా కొలిచామని శాస్త్రవేత్తలుపేర్కొన్నారు.వేగంగా పెరుగుతున్న మానసిక సమస్యలు..ఏడు రోజుల ధ్యాన శిబిరంలో మొత్తం 33 గంటల గైడెడ్ మెడిటేషన్ నిర్వహించారు. ఇందులో గ్రూప్ హీలింగ్ యాక్టివిటీస్, మానసిక ఆరోగ్య పద్ధతులు కూడా భాగంగా ఉండటం వల్ల పాల్గొన్న వారిలో మంచి ఫలితాలు కనిపించాయని పరిశోధకులు వెల్లడించారు. దేశంలో యోగా, ధ్యానంపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఈ అధ్యయనం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీర్ఘకాలిక నొప్పులు, మూడ్ డిజార్డర్లు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు దేశంలో వేగంగా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో దీర్ఘకాలిక నొప్పుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.నిత్య జీవితంలో ధ్యానాన్ని భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు మెదడు పనితీరు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా డీప్ మెడిటేషన్ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై దీర్ఘకా లిక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం
## ఈ ఏడాది యథావిధిగానే ప్రవేశాల ప్రక్రియ

హైదరాబాద్ :రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ అడ్మీషన్లను యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాల విద్యలో ఇంటర్మీడి యట్?ను విలీనం చేసే అంశంపై అధికారు లతో సమీక్షనిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఇంటర్ ప్రవేశాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం కారణంగా విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటర్మీడియట్?ను రద్దు చేసి సీబీఎస్ఈలో మాదిరే 11, 12 తరగతులు నిర్వహించాలని ఫలితంగా డ్రాపౌవుట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష : సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అను సరిస్తున్నాయి. మన రాష్ట్రంలో



మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదని గతంలోనే సర్కారు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. దీంతో ఈ నెల 4వ తేదీన ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం షెడ్యూల్ విడుదల చేసిన బోర్డు మరుసటి రోజే షెడ్యూల్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణాల తో సీఎ రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. యథావిధిగా ఇంటర్ అడ్మీషన్ల ప్రక్రియ : ఇంటర్మీడియట్?ను పాఠ శాల విద్యలో విలీనం చేయటంలో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చచి తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ విద్యావ్యవస్థలో సరికొత్త ప్రయోగం.. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు సెమిస్టర్ విధానం




హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులకు సర్కార్ సిద్ధమవుతోంది. ప్రస్తుతమున్న వార్షిక విద్యా విధానం స్థానంలో.. ఉన్నత విద్య (యూజీ/పీజీ) తరహాలోనే పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా తెలంగాణ విద్యా విధానం కమిటీ సభ్యులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి నుంచి ప్రారంభించి పదో తరగతి, ఇంటర్మీడియట్ వరకు ఈ నూతన విధానాన్ని అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీనివల్ల విద్యార్థులు ఏడాది పొడవునా సిలబస్ మొత్తాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. సిలబస్‌ను రెండు భాగాలుగా విభజించి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక విధానంలో విద్యార్థులు పరీక్షలకు కొద్ది నెలల ముందు మాత్రమే పుస్తకాలు పట్టే ధోరణి కనిపిస్తోంది. అలాగే, మార్చి, ఏప్రిల్ నెలల్లో భారీ సిలబస్‌ను పునశ్చరణ చేయడం విద్యార్థులకు సవాలుగా మారుతోంది. సెమిస్టర్ కమిటీ భావిస్తోంది.

ఈ మార్పులతో పాటు, బట్టీ పద్ధతికి స్వస్తి పలికి అనుభవపూర్వక అభ్యసన విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేయనుంది. కేవలం థియరీ పాఠాలకే పరిమితం కాకుండా విద్యార్థులు తాము చదువుతున్న విషయాలను ప్రయోగాత్మకంగా అర్థం చేసుకునేలా ల్యాబ్‌లను ఆధునీకరించనున్నారు. ప్రతి విషయాన్ని జ్ఞాపకశక్తితో కాకుండా, అనుభవపూర్వకంగా నేర్చుకోవడం వల్ల అది వారి మెదడులో శాశ్వతంగా నిలిచిపోతుందని కమిటీ బలంగా నవంలోనే ఒక ఆదర్శవంతమైన నమూనాగా మారనుంది. టీచర్లు కూడా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను పూర్తి చేసేందుకు ఈ సెమిస్టర్ విధానం ఎంతో సహకరిస్తుందని కమిటీ సభ్యులు వెల్లడించారు.

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువ..



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తుల మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో రిజిస్ట్రేషన్ల శాఖ ఒక్కసారిగా బిజీ అయిపోయింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత భూముల విలువలను 20 శాతం నుండి 100 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నూతన ధరలు మే 26 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉండటంతో పాత ధరలకే తమ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని సామాన్యుల నుంచి బిల్డర్ల వరకు అందరూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. ఈ భారీ రద్దీని క్రమబద్ధీకరించేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఈ నెల 12 నుంచి 15 వరకు ఎంపిక 6.30 గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తాయి.

రద్దీ ఎక్కువగా ఉన్న చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో ఈ నిబంధనలు వర్తిస్తాయి.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాల కొరత లేకుండా చూడాలని, తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను పెంచాలని, సర్వర్లపై ఒత్తిడి పడకుండా సాంకేతిక జాగ్రత్తలు తీసుకోవాలని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతును ఆదేశించారు. ఒకవేళ నిర్ణీత గడువు తర్వాత కూడా రద్దీ తగ్గకపోతే పనివేళలను మరింత పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఇదే విధమైన సమన్వయం ఉండాలని కోరారు.

# పుట్టినరోజు వేడుకల ఆర్భాటాలు వదిలి - అభాగ్యుల ఆకలి తీర్చేందుకు కదిలి

జన్మదిన వేడుకలు అంటే ఒకప్పుడు కేక్‌లు, పార్టీలు, విందు, వినోదాలు! కానీ ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. ఆర్భాటాలకు, విలాసాలకు వెచ్చించే ఖర్చును ఆకలితో ఉన్న వారి కడుపు నింపేందుకు ఉపయోగిస్తూ నగర యువత ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ఆలోచనల్లో మార్పు రావడమే ఇందుకు ప్రధాన కారణం అని చెప్పవచ్చు.సేవలోనే అసలైన సంతోషం : ప్రస్తుత రోజుల్లో చాలా మంది యువత తమ పుట్టిన రోజున హోటళ్లు, పబ్బుల్లో, బార్లలో భారీగా ఖర్చు చేయడానికి ఇష్టపడటం లేదు. ఆ మొత్తంతో యాచకులకు, అనాథాశ్రమాల్లో వృద్ధులకు ఆహారం, పండ్లు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు. 'ఒక్కపూట విలాసానికి రూ.వేలల్లో ఖర్చు పెట్టే కంటే, పది మంది అభాగ్యుల ఆకలి తీర్చడంలో వచ్చే తృప్తి వెలకట్టలేనిది' అని యువత అభిప్రాయం.సోషల్ మీడియాను ఉపయోగించుకుని : ఈ మంచి మార్పులో సోషల్ మీడియాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. నగరంలోని కొన్ని ఇన్‌స్టాగ్రామ్ పేజీలు ఈ సేవా కార్యక్రమాల దిశగా ప్రత్యేక చొరవ చూపుతున్నాయి. దాతలు కొంత మొత్తంలో నగదును అందజేస్తే, ఆ పుట్టిన రోజు జరుపుకొనే వ్యక్తి పేరు మీద స్వయంగా



ఆహారాన్ని సిద్ధం చేసి అనాథ పిల్లలకు, వృద్ధులకు పంపిణీ చేస్తున్నాయి. ఆ పంపిణీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పాటు దాతలకూ పంపిస్తున్నారు. దీంతో ఆయా వీడియోలు, ఫొటోలకు సామాజిక మాధ్యమంలో ప్రశంసల వర్షం కురుస్తోంది. వేల కొద్దీ లైకులు, కామెంట్లు వస్తుండటం కూడా ఈ ట్రెండ్‌ను ఎంచుకోవడానికి మరో కారణం అని చెప్పవచ్చుపెరుగుతున్న ఆదరణ : నగరంలో పలు ప్రాంతాల్లో ఈ తరహా ధోరణి ఇటీవల కాలంలో పెరుగుతోంది. శ్రీమంతులే కాకుండా మధ్య తరగతి యువత కూడా తమ శక్తి మేరకు అభాగ్యులకు సాయం చేసేందుకు ముందుకు రావడం విశేషం. ఈ క్రమంలోనే వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో భోజనం పెట్టించడం, రోడ్డు పక్కన ఉన్న అభాగ్యులకు పండ్లు, ఆహార పొట్లాలు, పాలు పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు నగరంలో నిత్యం ఏదో చోట జరుగుతున్నాయి."మేం ముగ్గురం ఫ్రెండ్స్ కలిసి రెండేళ్ల క్రితం ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీని రూపొందించి బర్త్? డే వేడుకలు, పెళ్లిరోజులు, ప్రత్యేక రోజుల్లో ఆహారం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నాం. చాలామంది తమ అభిమాన హీరో పుట్టిన రోజు సందర్భంగానూ ఆహార పంపిణీ కోసం ఆర్డర్ చేస్తుంటారు. సంబంధిత వ్యక్తి ఫొటోతో ఫుడ్ బాక్సుని పేదలు, అభాగ్యులకు, రోడ్డు పక్కన ఉండే చిన్నారులకు పంచుతాం. 50 మందికి పంపిణీ చేసేందుకు రూ.3 వేలు ఖర్చవుతుంది. ఫుడ్ బాక్సుల సంఖ్య ఆధారంగా ఖర్చు ఉంటుంది" – కీర్తన, సామాజిక సేవకురాలుఅభాగ్యులనూసి చలించిపోయి : ఇటీవల కాలంలో చాలా స్వచ్ఛంద సంస్థలు పేదలు, అభాగ్యులకు ఆహారాన్ని అందిస్తున్నారు. ప్రతి రోజూ టిఫిన్?, భోజనాన్ని అందిస్తూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాయి. రోడ్ల పక్కన మాసిన గడ్డం, ఖాళీ కడుపుతో రోజులు గడుపుతున్న ఎంతో మందిని అక్కున చేర్చుకుని సేవలు చేస్తూ తమ మంచి మనసు చాటుకుంటున్నాయి. మరికొంతమంది విందు భోజనాల్లో మిగిలిన ఆహారాన్ని సేకరించి, ఆకలితో ఉన్న వారికి పంపిణీ చేస్తున్నారు. ఇందుకోసం నగరంలో కొన్ని వాట్సాప్ గ్రూపులను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. మరికొందరు తమ పుట్టిన రోజు నాడు కొంతమంది పిల్లలకు వస్త్రాలు కొనుగోలు చేయడం లాంటివి చేస్తున్నారు.


# చంద్రబాబు, పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన ప్రధాని మోదీ

"హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. హెచ్ఐసీసీలో నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లారు.పవన్ కల్యాణ్‌కు పరామర్శ : ప్రధాని తొలుత పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని పరామర్శించారు. సైనస్ సమస్య కారణంగా పవన్ కల్యాణ్‌కు ఇటీవల శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పవన్



ఇంటికి మోదీ వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చంద్రబాబుతో గంటకు పైగా సమావేశం : అనంతరం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రధానికి చంద్రబాబుతో పాటు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబుతో మోదీ సమావేశం గంటకు పైగా కొనసాగింది. సింధు ఆస్పత్రిని ప్రారంభించిన ప్రధాని మోదీ : అంతకు ముందు గచ్చిబౌలిలోని సింధు ఆస్పత్రికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్పత్రిని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం సింధు ఆస్పత్రిని, సింధు ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలను పరిశీలించారు. సింధు ఆస్పత్రి ప్రాంగణంలోని ఆలయంలో మోదీ పూజలు చేశారు. పరిసర ప్రాంతాల్లోనూ ఆరోగ్య సేవారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ప్రశంసించదగ్గ ప్రయత్నమని, అత్యాధునిక సాంకేతికతనూ, నవీన ఆవిష్కరణలనూ సమన్వయం చేసేందుకు ఆసుపత్రి బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అభినందనీయమని ట్వీట్ చేశారు."హైదరాబాద్‌లో సింధు హాస్పిటల్‌ను ప్రారంభించాను. నగరంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆరోగ్య సేవారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ప్రశంసించదగ్గ ప్రయత్నం. అత్యాధునిక సాంకేతికతనూ, నవీన ఆవిష్కరణలనూ సమన్వయం చేసేందుకు ఆసుపత్రి బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అభినం దనీయం" – ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్వీట్

## నా పేరుతో నకిలీ ఖాతాలు తెరిచి అసత్యప్రచారం చేస్తున్నారు.. సైబర్‌క్రైమ్ పోలీసులకు రాజా సింగ్ ఫిర్యాదు



హైదరాబాద్ తన పేరుతో సోషల్‌మీడియాలో జరుగుతున్న అసత్యప్రచారంపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. తన పేరును వాడుకుంటూ నకిలీ ఖాతాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారం పోస్టు చేస్తూ తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. దీనిపై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తనకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో ఎలాంటి ఖాతాలు లేవని రాజా సింగ్ స్పష్టం చశారు. తనకు కేవలం ఎక్స్(ట్విట్టర్)లో మాత్రమే అధికారిక ఖాతా ఉందని వెల్లడించారు. ఏఱఅస్త్రవతీ=ఖయిఖూఱఅస్త్రష్ట ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా మాత్రమే తాను అందుబాటులో ఉంటానని.. అందులో చేసే పోస్టులు, ప్రకటనలనే అధికారికంగా పరిగణించాలని సూచించారు. ఇతర సోషల్‌మీడియా వేదికల్లో తన పేరుతో ప్రచారంలో ఉన్న పోస్టులు, అందులోని సమాచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తన పేరుతో నకిలీ ఖాతాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సైబర్‌క్రైమ్ ఏసీపీని కోరినట్లు తెలిపారు. ఆ నకిలీ పేజీలను

## బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు.. ఆరోజు పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగిందో వివరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, మే10:కంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక విషయాలు వెల్లడించారు. తనను లైంగిక వేధింపులకు గురిచేశాడని స్వయంగా మైనర్ బాలిక వచ్చి పోలీసుల ముందు చెప్పిందని తెలిపారు. బాధితురాలు న్యాయం కోసం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఇంతకీ ఆమె ఏం పాపం చేసింది, ఆమె కుటుంబం చేసిన పాపమేంటని ప్రశ్నించారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. బాధితురాలి తల్లితో ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు మాట్లాడానని తెలిపారు. బిడ్డకు న్యాయం జరగాలని ఆ తల్లి పడ్డ వేదన బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో న్యాయం ఇంత ఘోరంగా ఉంటుందా అని వ్యాఖ్యానించారు. చట్టం ఉన్నవాళ్లకు చుట్టంలా ఉంటదా అని అనిపిస్తోందని మండిపడ్డారు. ఆ తల్లితో మాట్లాడుతుంటే.. ఆమె చెప్పిన విషయాలు బాధ కలిగించాయని వివరించారు.' మే 8వ తేదీ సాయంత్రం 7 గంటల సమయంలో ఆమె పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ కంప్లయింట్ అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఐదు గంటల సమయం వాళ్ళు ఉన్నారని బెదిరించారు. పెద్దపెద్ద వాళ్ల పేర్లు రాయొద్దని సూచించారు. చివరకు ఆ తల్లి నా బిడ్డ, ఇవ్వలేదు. అప్పటికి కూడా ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ వారికి ఇవ్వలేదు. ఎఫ్ఐఆర్ కాపీ వచ్చిందో రాలేదో బాధితులకు తెలియదు. నేను ఆ తల్లితో మాట్లాడిన తర్వాతే ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ తెలిశాయి.' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇది హోంమంత్రిగా ఉన్న రేవంత్ పాలనలో నాలుగు పాదాలపై నడుస్తున్న ధర్మమని మండిపడ్డారు.

' మోదీ గారూ.. మీరు ఈ దేశానికి ప్రధానమంత్రి.. బేఇప్పుడు మీ పక్కనే కూర్చున్నాడు. మీ వేదిక ముందు వేలాది మంది తెలంగాణ మహిళలు కూర్చున్నారు. ఇప్పటివరకు మీరు బండి సంజయ్‌ను ఎందుకు బర్తరఫ్ చేయలేదు.' అని ప్రశ్నించారు.

# తెలంగాణపై బీజేపీది సవతి తల్లి ప్రేమ: ప్రభుత్వ విప్

హైదరాబాద్, మే10: తెలంగాణపై మొదటి నుంచి బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు తీసుకువచ్చిన నిధులు ఎంతో బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాగానే ఏడు మండలాలను ఆంధ్రాకు కేటాయించారని విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు.. కాని ఆ తర్వాత ఆ ఊసే లేదని బీజేపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంతో శరవేగంతో పనులు జరుగుతున్నాయని వివరించారు.మా పాలమూరు బిడ్డలు భారతదేశంలో లేరా? ఎందుకంత నిర్లక్ష్యం అని కేంద్రంలోని



సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. గుజరాత్‌లో గిఫ్ట్ సిటీ ఏర్పాటు చేసి.. పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు కూడా రాయితీ ఇస్తే బాగుండేది.. కాని తీరని అన్యాయం చేశారంటూ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం లేకపోవడంతో సొంత నిధులతో చేపట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రధాని మోదీని చూడగానే తెలంగాణ బీజేపీ నాయకులు నోరుమెదపడం లేదని వ్యంగ్యంగా అన్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్లు, నిధులు అన్నింట్లో ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే.. తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఏపీకి నిధుల వరద పారుతోందని గుర్తు చేశారు. ఎంపీలను గెలిపించిన తెలంగాణను మాత్రం పట్టించుకోవడం లేదంటూ కేంద్రంలోని బీజేపీ నేతలపై నిప్పులు చెరిగారు.బీజేపీ ఎంపీల నోరు పెద్దదని.. ప్రతిపక్షాలను విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం నిధులు, ప్రాజెక్టులు తీసుకువద్దామన్న ఆలోచన చేయడం లేదంటూ బీజేపీ ఎంపీలకు చురకలంటించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు అనేక అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ఏటీఎం సెంటర్ అని, కేసీఆర్ కుటుంబం అవినీతిమయం అని ప్రధాని మోదీ అనేక సార్ల పేర్కొన్నారని తెలిపారు. దేశంలోనే అత్యధిక అవినీతి కలిగిన రాష్ట్రం తెలంగాణ అని మోదీ విమర్శించారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఈగ కూడా వాలనివ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక్క కేసుపైన కూడా విచారణ జరపలేదని వివరించారు. వంద రోజుల్లో కేసీఆర్‌ను జైలులో వేస్తామని బీజేపీ నాయకులు అన్నారని గుర్తు చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ బలం ఫెవికాల్ కంటే ధృడమైనదని అభివర్ణించారు. గతంలో కేంద్రం తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబంపై ఐటీ, ఈడీ, సీబీఐలు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. విద్యలో అనేక దు..? అని సందేహం వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి ఎద్యునే జైలులో పెట్టాలన్న ఆలోచన బీజేపీకి లేదని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీలు రాష్ట్ర హితం కోసం ఆలోచడం లేదని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు



**అమరావతి, మే 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్--2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్--2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు.. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు.పంచాయతీ అభివృద్ధికి కేంద్రం గుర్తింపు..

గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలిచాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.సీఎం చంద్రబాబుకు పవన్ అభినందనలుఅభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి కూడా పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతి కోసం సీఎం అందిస్తున్న సహకారం కీలకమని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

# ఏపీకి జాతీయస్థాయి గుర్తింపు - పంచాయతీ రాజ్ అవార్డుల్లో దేశంలోనే రెండో స్థానం

**అమరావతి, మే 10** గ్రామ స్వరాజ్యంలో ఆంధ్రప్రదేశ్ మరోసారి సత్తా చాటింది. పల్లెల అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో ఏపీ దుమ్మురేపింది. రాష్ట్రానికి చెందిన ఐదు పంచాయతీలు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను దక్కించుకున్నాయి. జాతీయ స్థాయిలో అత్యధిక అవార్డులు సాధించిన జాబితాలో మన రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. ఈ విజయాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వ లోనే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు.తొలి ర్యాంకుల్లో రెండు పల్లెలు : ఉత్తమ పనితీరు కనబరిచే పల్లెలను ప్రోత్సహించేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఏటా ఈ పురస్కారాలు ఇస్తుంది. ఈ క్రమంలో 'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025' పేరిట అవార్డులు ప్రకటించారు. ఇందులో మన రాష్ట్రం నుంచి రెండు పల్లెలు జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించాయి. శృంగవరం విశాఖపట్నం జిల్లా నాతవరం మండలానికి చెందిన పంచాయతీ ఇది. 'సుపరిపాలన' విభాగంలో ఇది దేశంలోనే తొలి ర్యాంకు సాధించింది. బొక్కసంపాలెం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలానికి చెందిన ఈ ఊరు 'మహిళా మిత్ర' విభాగంలో అద్భుత పనితీరు కనబరిచి, జాతీయ స్థాయిలో తొలి ర్యాంకు దక్కించుకుంది. ఈ విజయాలకు గానూ ఈ రెండు పంచాయతీలు రూ. కోటి చొప్పున భారీ నగదు బహుమతిని గెలుచుకోవడం విశేషం.పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల్లోనూ : మరికొన్ని కీలక విభాగాల్లోనూ





మన పల్లెలు జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి ర్యాంకులు సాధించాయి. చెముళ్లపల్లి వైఎస్సార్ కడప జిల్లా కాజీపేట మండలానికి చెందిన పంచాయతీ ఇది. 'పేదరిక నిర్మూలన - మెరుగైన జీవనోపాధులు' విభాగంలో ఇది పోటీ పడింది. అద్భుత పనితీరుతో జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. రూ. 75 లక్షల ప్రైజ్‌మనీని తన ఖాతాలో వేసుకుంది. గుండమాల ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలానికి చెందిన గ్రామమిది. 'స్వావలంబన పూర్వక మౌలిక వసతుల సాధన' విభాగంలో ఈ పంచాయతీ దేశంలోనే మూడో ర్యాంకు దక్కించుకుంది. రూ. 25 లక్షల నగదు బహుమతిని సొంతం చేసుకుంది.బ్లాక్ పంచాయతీగా 'కుప్పం' సత్తా : గ్రామ పంచాయతీలతో పాటు బ్లాక్ పంచాయతీల విభాగంలోనూ ఏపీకి అవార్డు దక్కింది. కేంద్రం 'నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025' పేరిట బ్లాక్ పంచాయతీలకు అవార్డులు ప్రకటించింది. ఇందులో ఉత్తమ బ్లాక్ పంచాయతీగా చిత్తూరు జిల్లా 'కుప్పం' ఎంపికైంది. దేశవ్యాప్తంగా కుప్పం బ్లాక్ పంచాయతీ మూడో ర్యాంకు సాధించింది. ఈ ర్యాంకుతో పాటు రూ. 1.50 కోట్ల భారీ నగదు బహుమతిని చేజిక్కించుకుంది.విజేతలకు డిప్యూటీ సీఎం అభినందనలు : ?రాష్ట్రంలోని పంచాయతీలు జాతీయ స్థాయిలో సత్తా చాటడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్నది సీఎం చంద్రబాబు నాయుడి దృఢ సంకల్పం అని ఆయన అన్నారు. సీఎం నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని పవన్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్థానం దక్కడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ అవార్డులు సాధించిన శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల, కుప్పం పంచాయతీల సర్పంచులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే అధికార యంత్రాంగానికి, గ్రామ ప్రజలకు తన ప్రశంసలు తెలిపారు. స్థానిక సంస్థలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దేశంలో ఏపీ స్థానం ఎక్కడంటే? : ఈ ఏడాది ప్రకటించిన జాతీయ పంచాయతీ అవార్డుల్లో ఏపీ అత్యుత్తమ పనితీరు కనబరిచింది. మొత్తం ఆరు అవార్డులు సాధించిన కర్ణాటక రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఐదు అవార్డులు సాధించిన ఆంధ్రప్రదేశ్ రెండో స్థానాన్ని దక్కించుకుంది. అలాగే, ఒడిశా రాష్ట్రం కూడా ఐదు అవార్డులతో ఏపీతో పాటు సంయుక్తంగా రెండో స్థానాన్ని పంచుకుంది.వచ్చే నెల 3న దిల్లీలో వేడుక : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పురస్కార్ కింద దేశవ్యాప్తంగా మొత్తం 34 గ్రామ పంచాయతీలకు కేంద్రం ర్యాంకులు ఇచ్చింది. వీటికి రూ. 25 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నగదు బహుమతులు అందుతాయి. అలాగే, నానాజీ దేశ్‌ముఖ్ పురస్కార్ కింద దేశవ్యాప్తంగా 8 బ్లాక్ పంచాయతీలను ఎంపిక చేసి, రూ. 50 లక్షల నుంచి రూ. 5 కోట్ల వరకు నగదు ఇవ్వనున్నారు. ఈ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని వచ్చే నెల(జూన్) 3వ తేదీన దేశ రాజధాని దిల్లీలో అట్టహాసంగా నిర్వహించనున్నారు. అవార్డులు సాధించిన పల్లెల సర్పంచులు, అధికారులు ఆ వేదికపై ఈ పురస్కారాలను అందుకోనున్నారు. ఈ ఘనత సాధించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి జీవం అమ్మ ప్రేమ, త్యాగం, లాలనతోనే మొదలవుతుంది: సీఎం చంద్రబాబు

: ఈ సృష్టికి మూలం అమ్మ. ఆ త్యాగమూర్తికి ఎంత చేసినా రుణం తీర్చుకోలేం. నేడు అంతర్జాతీయ మాతృ దినోత్సవం (మదర్స్ డే) సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత తదితరులు తల్లులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ గొప్పదనాన్ని, ఆమె త్యాగాలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వివిధ నాయకుల సందేశాలు, కార్యక్రమాల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఈ ప్రపంచానికి పునాది అమ్మే - సీఎం చంద్రబాబు : ప్రతి జీవం అమ్మ ప్రేమతోనే మొదలవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక సందేశం ఇచ్చారు. అమ్మ త్యాగం, లాలన వెలకట్టలేనివని చెప్పారు. కరుణకు మారుపేరుగా అమ్మ నిలుస్తుందన్నారు. ఆమె నిశ్శబ్ద శక్తికి నిలువుటద్దం అని కొనియాడారు. " అమ్మ స్వభావం చాలా సున్నితమైనది. కానీ ఆమె ఆత్మస్థైర్యం మాత్రం ఎంతో గొప్పది. తల్లుల అంకితభావమే కుటుంబాలను చక్కగా తీర్చిదిద్దుతుంది. సమాజానికి దిశానిర్దేశం చేస్తూ మానవత్వాన్ని కాపాడేది అమ్మే" అని సీఎం




చంద్రబాబు ప్రశంసించారు. బిడ్డలకు గురువు, దైవం, మార్గదర్శి అన్నీ ఆమేనని స్పష్టం చేశారుతల్లి స్ఫూర్తితోనే నైతిక విలువల పాఠాలు - మంత్రి లోకేశ్ : కనిపించే ప్రతి స్త్రీ, కని పెంచిన అమ్మతో సమానమని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమ్మకు చెప్పలేని పని ఎప్పుడూ, ఎవ్వరూ చేయొద్దని సూచించారు. ఇదే ప్రతి అమ్మ కోరుకునే అసలైన కానుక అని చెప్పారు. చిన్నప్పటి నుంచే మహిళలను గౌరవించడం అమ్మే నేర్పిందన్నారు. స్త్రీ, పురుషులు సమానం అనే భావన తనలో తల్లి వల్లే కలిగిందని గుర్తుచేసుకున్నారు. తన తల్లి స్ఫూర్తితోనే విద్యా శాఖలో నైతిక విలువల పాఠాలను ప్రవేశపెట్టామని లోకేశ్ వెల్లడించారు. మహిళా సాధికారతే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వివరించారు.వృద్ధాశ్రమాల్లో వదిలేయొద్దు - హోంమంత్రి అనిత : ప్రతి హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కృష్ణా జిల్లా గోశాలలోని బంధం వృద్ధాశ్రమాన్ని ఆమె ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి సందర్శించారు. వృద్ధ మాతృమూర్తులకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. ఆ దేవుడు కూడా మొదటి స్థానాన్ని తల్లికే ఇస్తాడని ఆమె గుర్తు చేశారు. జన్మనిచ్చే సమయంలో తల్లి 50 కత్తిపోట్ల నొప్పులను భరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పస్తులున్నా, పిల్లలకు కడుపు నిండా పెట్టి పెంచుతుందని చెప్పారు. వయసు పైబడిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేయొద్దని పిల్లలకు సూచించారు. వారిని చూసుకునే బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లి విలువ తెలియాలనే తన పిల్లలను కూడా ఆశ్రమానికి తీసుకొచ్చానని అనిత తెలిఎరు.కర్నూలులో అమ్మకు పాదపూజ : మాతృదినోత్సవం సందర్భంగా కర్నూలులో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అవోపా ఆధ్వర్యంలో తల్లులకు పాదపూజ నిర్వహించారు. నగరంలోని అవోపా భవనంలో జరిగిన ఈ వేడుకలో పిల్లలు తమ తల్లుల పాదాలను కడిగి పూజలు చేశారు. భారతీయ సంస్కృతిలో తల్లి పూజకు ఎంతో విశిష్టత ఉందని మహిళా సభ్యులు తెలిపారు. ప్రతి రోజూ తల్లి పాదాలకు ం చేస్తే అంతా మంచే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు, పిల్లలు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు.

## వైసీపీ ప్రభుత్వంలో రైతులను ముప్పుతిప్పలు పెట్టారు: మంత్రి నిమ్మల



**పశ్చిమ గోదావరి జిల్లా, మే 10:** పాలకొల్లు నియోజకవర్గంలో రూ 5.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి వెల్లడించారు.'2025-26 రబీ సీజన్లో రాష్ట్రంలో 1679 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.47 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించాం. ధాన్యం అమ్మిన 24 గంటల్లో 1.67 లక్షల మంది రైతుల ఖాతాలో రూ. 3870 కోట్లు జమ చేశాం. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాల, ముప్పుతిప్పలు పెట్టారు. రానున్న సీజన్ కోసం కాలువల్లో తూడు, గుర్రపు డెక్క, పూడిక, తవ్వకం పనుల కోసం రూ. 397 కోట్లు కేటాయించి పనులు చేస్తున్నాం' అని మంత్రి రామానాయుడు తెలిపారు.

## మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత



**కృష్ణా జిల్లా, మే 10 :** మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. తల్లుల త్యాగాలను మరవొద్దని పేర్కొన్నారు. అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు (ఆదివారం) కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాల వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో అనిత, ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ఆ ఆశ్రమంలో ఎంతమందోకి ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనంఉందని చెప్పుకొచ్చారు. సమాజంలో తల్లికి ఇచ్చే గౌరవస్థానం ప్రపంచంలో ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు. దేవుడు కూడా ప్రథమ స్థానాన్ని తల్లికే ఇచ్చారని ప్రస్తావించారు. అలాంటి తల్లులు ఎప్పుడూ ఇబ్బంది పడకూడదని సూచించారు. పిల్లలను కనిపెంచడానికి వాళ్లు ఎన్ని త్యాగాలు చేస్తారో అందరికీ తెలుసునని తెలిపారు. ఒక బిడ్డను కనడానికి తల్లి ఎంతగానో ప్రసవ వేదన పడుతోందని అన్నారు. అలాంటి తల్లులందరికీ ఒక ఆసరాగా నిలబడాల్సిన అవసరం మనందరిపై ఉందని చెప్పుకొచ్చారు. అందుకే ఈరోజు తన పిల్లలిద్దరినీ కూడా తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేశానని తెలిపారు. మహిళల విషయంలో మంత్రి నారా లోకేశ్ చూపుతున్న స్ఫూర్తిని కూడా మనం ఆదర్శంగా తీసుకోవాలని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.? తల్లిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: ఎమ్మెల్యే బోడే ప్రసాద్సమాజంలో తల్లిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఈ ఆశ్రమంలోని తల్లులందరిని ఒకసారి కలిసి వారి ప్రేమను పంచుకోవాలనే ఇక్కడికి వచ్చామని.. వారి కష్టసుఖాలు కూడా విన్నానని చెప్పుకొచ్చారు. ఈరోజు వృద్ధుల ఆశ్రమాలు ఎక్కువగా పెరుగుతున్నాయని.. ఆ అవసరం లేకుండా ప్రతి బిడ్డ కూడా తల్లిని చూసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలను గౌరవించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు.

# కడప 'అల్మాస్?పేట' సర్కిల్ వివాదం వెనుక కుట్ర - భారీగా పోలీసుల మోహరింపు, 144 సెక్షన్ విధింపు

**కడప:**వైఎస్సార్ కడపలో కూడలి పేరు మార్పుకు సంబంధించి జరిగిన గొడవల వెనకాల కుట్ర దాగి ఉందని జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పష్టం చేశారు. గొడవకు కారకులైన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని, వారు ఎంతటి వారినైనా చట్టపరంగా శిక్షిస్తామని చెప్పారు.కడప అల్మాస్ పేట కూడలిని టిప్పు సుల్తాన్ కూడలిగా మార్చాలని ఒక వర్గం వారు, కాదు కూడదు దానిని యథాతథంగా ఉంచాలని మరో వర్గం వారు నిన్న(శనివారం) ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్న విషయం తెలిసిందే. మొత్తంగా ఈ వ్యవహారంతో కడపలో ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న అల్మాస్ పేట సర్కిల్ వద్ద ఆందోళన నెలకొంది. ఈ ఘటనలో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి.అల్మాస్?పేట కూడలి మార్పు వివాదం - గొడవల వెనుక కుట్ర దాగి ఉందన్న కలెక్టర్ శ్రీధర్ (జుఎ దీష్ముతీష్)ఘటన వెనుక దాగి ఉన్న కుట్ర: అనంతరం కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్?లు? రాత్రి కడప నగరానికి చెందిన మత పెద్దలతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్, ఎస్పీ వారికి పలు సూచనలు జారీ చేశారు. అధికారికంగా కూడలి పేరు మారలేదని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చేంతవరకు



అల్మాస్ పేట కూడలిగానే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కొంతమంది దుష్టశక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడంతోనే ఈ ఘటనకు కారణమని పేర్కొన్నారు. అదే విధంగా పోలీసులపై దాడి జరగడం క్షమించరాన్ని నేరమని ఈ సందర్భంగా ఎస్పీ నచికేత్ విశ్వనాధ్? స్పష్టం చేశారు.రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కఠిన చర్యలు: ఎవరైనా సరే కూడలి పేరు మార్పు విషయంలో గొడవలకు దిగితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం అల్మాస్ పేట కూడలిని కలెక్టర్ ఎస్పీలు నిన్న రాత్రి పరిశీలించారు. అక్కడున్న పోలీసులకు కఠినతరమైన ఆంక్షలు విమార్పు విషయంలో గొడవలకు దిగితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం అల్మాస్ పేట కూడలిని కలెక్టర్ ఎస్పీలు నిన్న రాత్రి పరిశీలించారు. అక్కడున్న ధించారు. అల్మాస్ పేట పరిసర ప్రాంతాలలో 144వ సెక్షన్ విధించారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఎవరైనా సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే వారిని కఠినంగా శిక్షిస్తామని అలాంటి వారిపై నిఘా ఉంచామని కలెక్టర్ ఎస్పీలు పేర్కొన్నారు. ఈ కుట్రకు కారకులైన వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు."కూడలి పేరు మార్పుకు సంబంధించి జరిగిన గొడవల వెనకాల కుట్ర దాగి ఉంది. అధికారికంగా కూడలి పేరు మారలేదు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చేంతవరకు అల్మాస్ పేట కూడలిగానే ఉంటుంది. గొడవకు కారకులైన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు."- శ్రీధర్, జిల్లా కలెక్టర్"కొంతమంది దుష్టశక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడమే ఈ ఘటనకు ప్రధాన కారణం. ఈ క్రమంలో పోలీసులపై దాడి జరగడం క్షమించరాని నేరంగా పరిగణించాలి. అల్మాస్ పేట పరిసర ప్రాంతాలలో 144వ సెక్షన్ విధించాం. ఎవరైనా సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే వారిని కఠినంగా శిక్షిస్తాం"- నచికేత్ విశ్వనాథ్, ఎస్పీ

## తిరుచిరాపల్లి ఈస్ట్ అసెంబ్లీ స్థానానికి విజయ్ రాజీనామా




**చెన్నై:** తమిళనాడు సీఎం, టీవీకే అధినేత సి.జోసెఫ్ విజయ్ తిరుచిరాపల్లి ఆదివారం ఈస్ట్ అసెంబ్లీ నియోజక వర్గానికి రాజీనామా చేశారు. ఆయన పోటీ చేసిన మరో నియోజకవర్గం పెరంబూర్? స్థానాన్ని మాత్రం తన వద్దే అట్టిపెట్టుకున్నారని రాష్ట్ర అసెంబ్లీ సచివాలయం తెలిపింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందే విజయ్ తన రాజీనామా సమర్పించారని అధికారిక ప్రకటన చేసింది. తన రాజీనామా లేఖను మంత్రులు కేఏ సెంగొట్టియాన్?, పి. వెంకటరామన్ ద్వారా అసెంబ్లీ ముఖ్యకార్యదర్శి కె.శ్రీనివాసన్ కు పంపించినట్లు తెలిపింది.

ఎందుకీ రాజీనామాతమిళ సినీ ఇండస్ట్రీలో దళప తిగా పేరుగాంచిన విజయ్ తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీని స్థాపించారు. 202 6 అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా నేరుగా బరిలోకి దిగారు. మొదటిసారి ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, తిరుచిరాపల్లి ఈస్ట్?, పెరంబూర్? స్థానాలను తాను స్వయంగా పోటీ చేయడానికి ఎంచుకున్నారు. ఎన్నికల్లో 234 అసెంబ్లీ సీట్లకు గాను ఏకంగా 108 సీట్లను సాధించి విజయదుందుభి మోగించారు. అయితే నియమం ప్రకారం, ఆయన ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అందుకే నేడు తిరుచ్చి నియోజకవర్గానికి రాజీమానా సమర్పించారు.టీవీకే ఎమ్మెల్యేల రాజీనామా ఇంతకు ముందు, విజయ్ టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్నో అడ్డంకులు ఏర్పడ్డాయి. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 118కి విజయ్? 10 స్థానాల దూరంలో ఉండిపోయారు. దీనితో గవర్నర్ విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించలేదు. కాగా, డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు బీజేపీ గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్?ను అడ్డుపెట్టుకొని తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించే యోజనలో ఉన్నట్లు గుసగుసలు వినిపించాయి. దీనితో ఓ దశలో టీవీకే ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయాలనే యోజనలో పడ్డారని వార్తలు వచ్చాయి. ఇదే జరిగితే తమిళనాడులో మళ్లీ ఎన్నికలు జరిగే పరిస్థితి రావచ్చనే ఊహాగానాలు పెరిగాయి. దీనితో ఒక్కసారిగా తమిళనాడు రాజకీయాలు వేడెక్కాయి.ఒక్కసారిగా సీన్ మారిపోయింది!ఈ పరిస్థితుల్లో బీజేపీ ఎత్తుగడలను చిత్తు చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు విజయ్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి. అంతకు ముందే కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమి నుంచి విడిపోయి విజయ్?కు నాన్చినాన్చి చివరకు టీవీకేకు బేషరతు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇది జరిగిన కొద్ది సేపటికే ఐయూఎంఎల్ కూడా విజయ్?కు సపోర్టు చేస్తున్నట్లు వెల్లడించింది. దీనితో టీవీకే బలం ఒక్కసారిగా 120కు పెరిగింది. దీనితో విజయ్?ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గవర్నర్ ఆహ్వానించారు.సరికొత్త అధ్యాయం స్టార్ట్ దీనితో విజయ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ఆదివారమే ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియ ంలో విజయ్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. అభిమానుల కోలాహలం, విజిల్ శబ్దాల నడుమ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ విజయ్‌తో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. దేవుడి సాక్షిగా విజయ్ ప్రమాణం చేశారు. తర్వాత 9 మంది టీవీకే నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ఎన్. ఆనంద్, అధవ్? అర్జున, కేజీ అరున్ రాజ్, కేఏ సెంగొట్టియాన్, పి వెంకట రమన్?, ఆర్? నిర్మల్ కుమార్, రాజ్?మోహన్, డాక్టర్ టీకే ప్రభు, ఎస్? కీర్తన ఉన్నారు. మరోవైపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కీలక దస్త్రాలపై విజయ్ సంతకం చేశారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించే దస్త్రంపై తొలి ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసే దస్త్రంపైనా సంతకం చేశారు. తానేమీ రాజకుటుంబం నుంచి రాలేదని, అయినా ప్రజలు తనను స్వాగతించి మద్దతుగా నిలిచారని చెప్పారు. తప్పుడు హామీలతో మభ్యపెట్టలేనని ఆయన స్పష్టంచేశారు.

## తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కరుప్పయ్య..





**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా తమిళగ వెట్రికళగం (టీవీకే) నేత ఎంవీ కరుప్పయ్య ఎన్నికయ్యారు. ఆయన చేత ముఖ్యమంత్రి విజయ్ సమక్షంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ఆదివారంనాడు ప్రమాణస్వీకారం చేయించారు.11న అసెంబ్లీ తొలి సమావేశంకాగా, తమిళనాడు అసెంబ్లీ తొలి సమావేశం మే 11వ తేదీ ఉదయం 9.30 గంటలకు లెజిస్లేటివ్ అసెంబ్లీ ఛాంబర్‌లో జరుగుతుందని అసెంబ్లీ సెక్రటేరియట్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ కరుప్పయ్య ప్రమాణస్వీకారం చేయిస్తారు. 12వ తేదీ ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఉంటుంది.

## 80 శాతం మంది ఎమ్మెల్యేల మద్దతు ఆయనకే



**కేరళం:** ఇటీవల ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల ఫలితాలపై ఒక స్పష్టత వచ్చింది. నాలుగు రాష్ట్రాలకు సీఎంల ఎంపిక పూర్తైంది. తమిళనాడు, పదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ సీఎంల ప్రమాణ స్వీకారం పూర్తికాగా.. అసోం సీఎంగా హిమంత ప్రమాణ స్వీకారం 12న జరగనుంది. ఇక మిగిలింది కేరళ. అక్కడ సీఎం ఎంపికపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. సీఎంగా ఎవరిని ఎంపిక చేయాలో కాంగ్రెస్ అధిష్టానం ఇంకా నిర్ణయించుకులేకపోతోంది.కేరళంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ కూటమి అధికారం దక్కించుకున్న సంగతి తెలిసిందే. అధికార ఎల్డీఎఫ్‌ను ఓడించి, అధికారం దక్కించుకుంది. 140 అసెంబ్లీ సీట్లున్న కేరళంలో యూడీఎఫ్ కూటమి 102 సీట్లు గెలుచుకుంది. అధికార ఎల్డీఎఫ్ కూటమికి 35 సీట్లు దక్కాయి. ఇక యూడీఎఫ్‌లో అత్యధిక సీట్లు దక్కింది కూడా కాంగ్రెస్ పార్టీకే. దీంతో కాంగ్రెస్ పార్టీకే సీఎం పదవి అందుతుంది. అయితే, సీఎంగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ప్రధానంగా కాంగ్రెస్ ఎంపీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు వినిపిస్తోంది. ఆయన సీఎం రేసులో ముందున్నారు. తన సీఎం పదవి కోసం ప్రయత్నిస్తున్నారు.సీఎం పదవి కోసం చేస్తున్న ప్రయత్నాల్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ఎవరి లాబీయింగ్ వారు చేసుకోవడం వల్ల చివరకు పార్టీకి నష్టం జరుగుతుందని రాహుల్ అభిప్రాయపడ్డట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.నేతలు అందరి మద్దతు కూడగట్టుకోవాలని, విభజన రాజకీయాలు మానుకోవాలని సూచించారు. వేణుగోపాల్, సతీష్, రమేష్.. ఈ ముగ్గురిలో ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు వేణుగోపాల్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు 45 ఎమ్మెల్యేలు మద్దతిస్తున్నారు. సీఎం పదవికి ఎంపిక చేయడం వల్ల పార్టీలో ఇబ్బందులు రాకూడదని అధిష్టానం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం ఎంపిక ప్రక్రియ ఆలస్యమవుతోంది. త్వరలోనే కాంగ్రెస్ అధిష్టానం దీనిపై ఒక నిర్ణయం తీసుకునే వీలుంది.

## ఒక్క ఓటుతో ఓడిన డీఎంకే మాజీ మంత్రి



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన డీఎంకే మాజీ మంత్రి ఒకే ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఆ స్థానంలో గెలిచిన టీవీకే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవాలని కోరారు.డీఎంకే మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్, తిరుపత్తూరు అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే టీవీకే అభ్యర్థి సీనివాస సేతుపతి చేతిలో కేవలం ఒక్క ఓటు తేడాతో ఆయన ఓడిపోయారు. సీనివాస సేతుపతి 83,375 ఓట్లు సాధించారు.కాగా, శివగంగ జిల్లాలోని తిరుప్పత్తూరు నియోజకవర్గానికి చెందిన ఓటరు మణికందన్ శివానంతం, సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తాను ఓటు వేయడానికి మస్కట్ నుంచి వచ్చినందుకు 'గర్వంగా' ఉన్నదని తెలిపాడు. తన ఒక్కడి ఓటు ఇక్కడి ఫలితాన్ని మార్చి వేసి ఉంటుందని పేర్కొన్నాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## సీఎం విజయ్ ఈ సవాళ్లను ఎలా అధిగమిస్తారు ఐదేళ్లు అగ్నిపరీక్షేనా

**: తమిళగ వెట్రి కజగం (టీవీకే)** అధినేత, హీరో విజయ్ తమిళనాడు సీఎం పీఠాన్ని అధిష్టించారు. సీఎం సహా 9మంది మంత్రులతో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు సాధించి ముఖ్యమంత్రి అయిన విజయ్ సవాళ్లపై స్వారీ చేయబోతున్నారా? ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు సాధ్యమేనా? కేంద్రంతో చెలిమి ఎలా ఉండబోతోంది? సంకీర్ణ ప్రభుత్వానికి ఐదేళ్లు ఢోకా లేనట్టేనా? కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వేళ తమిళనాట ఉదయిస్తున్న ప్రశ్నలేవో తెలుసుకుందాం.సంకీర్ణ సర్కారును నిలుపుకోవడమే అతి పెద్ద సవాల్‌హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ ఇప్పుడు తమిళనాడులో మైనారిటీ సర్కారును ఏర్పాటు చేసింది. మ్యాజిక్ ఫిగర్ 118లోని 108 స్థానాల్లు టీవీకే పార్టీవి. మిగతావి మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలవి. దశాబ్దాల ద్రవిడ ఆధిపత్యాన్ని దెబ్బతీస్తూ విజయ్ అధికారంలోకి రావడాన్ని బలమైన ప్రతిపక్షాలుగా మారిన డీఎంకే (59 సీట్లు), ఏఐఏడీఎంకే (47 సీట్లు) సులభంగా అంగీకరించవు. ఏ క్షణంలోనైనా సంకీర్ణంలో చీలిక తెచ్చేందుకు అవి ప్రయత్నించడానికి అవకాశాలూ లేకపోలేదు. స్వల్ప మెజార్టీతో ఉన్న తన సంకీర్ణ సర్కారును ఐదేళ్ల పాటు స్థిరంగా నడపడం విజయ్ ముందున్న అతిపెద్ద సవాలు. ఈ ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగాలంటే భాగస్వామ్య పక్షాల మధ్య సయోధ్య ఉండాలి. వాటి మధ్య సమంజసమైన రీతిలో అధికార వికేంద్రీకరణ జరగాలి. కూటమిలోని మిత్రపక్షాలు మంత్రి పదవుల కోసం పోటీపడే అవకాశాలు ఉంటాయి. వాటి డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా అసంతృప్తిని విజయ్ నివారించొచ్చు. ఎమ్మెల్యేల ఫిరాయింపులు జరగకుండా తన ఎమ్మెల్యేలను, మిత్రపక్షాలను కాపాడుకోవడం విజయ్‌కు ఒకరకంగా అగ్నిపరీక్ష లాంటిది.బలమైన ప్రతిపక్షాలను ఎదుర్కోవడంతమిళనాడు రాజకీయాల్లో దశాబ్దాల చరిత్ర, పటిష్టమైన క్యాడర్ కలిగిన




డీఎంకే, అన్నాడీఎంకే వంటి ద్రవిడ దిగ్గజాలను ప్రతిపక్షాలుగా ఎదుర్కోవడం విజయ్ ప్రభుత్వానికి అత్యంత కఠినమైన సవాలు. టీవీకేలో విజయ్?తో సహా చాలామంది కొత్తవారే. ఈ క్రమంలో తమిళనాడు రాజకీయాల్లో పాతుకుపోయిన డీఎంకే, అన్నాడీఎంకేకు ఢీకొట్టడం అంత సులభం కాదు. ఈ రెండు పార్టీలను విజయ్ ఎలా ఢీకొంటారనేది ఆసక్తికరంగా మారింది. డీఎంకే మార్కు ద్రవిడ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయంగా విజయ్ తన లౌకిక సామాజిక న్యాయం – తమిళ జాతీయవాదం లైన్‌ను గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కేవలం పెరియార్, అన్నాదురైలనే కాకుండా కామరాజ్, బీఆర్ అంబేడ్కర్, వేలు నాచియార్ వంటి విభిన్న సిద్ధాంత కర్తల పేర్లను ప్రస్తావించడం ద్వారా ద్రవిడ పార్టీల ఏకస్వామ్యానికి విజయ్ గండి కొడుతున్నారు. ద్రవిడ పార్టీలు తమిళనాడులో అధికారంలో ఉన్న సమయంలో, ప్రతిపక్ష నేతలు గతంలో చేసిన అక్రమాలపై దర్యాప్తు చేయించాయి. ఈ వ్యవహారంలో విజయ్ ఎలాంటి వైఖరిని తీసుకుంటారు అనే దానిపై సర్వత్రా సస్పెన్స్ నెలకొంది. డీఎంకే, ఏఐఏడీఎంకేలు కేవలం రాజకీయ పార్టీలు కావు, అవి బలమైన మీడియా సంస్థలను, వ్యాపార సామ్రాజ్యాలను శాసిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్‌ను తట్టుకుని ఐదేళ్ల పాటు నిలబడాలంటే విజయ్ కేవలం సినిమా ఇమేజ్‌పైనే కాకుండా, అత్యంత చాణక్యవంతమైన పరిపాలనపైనే ఆధారపడాల్సి ఉంటుందికేంద్రంతో సంబంధాలుకేంద్ర ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న బీజేపీని సైద్ధాంతికంగా తానూ వ్యతిరేకిస్తానని విజయ్ ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో కేంద్రంతో విజయ్ ఎలాంటి సంబంధాలను కొనసాగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానాన్నీ ఇప్పటికే ఆయన వ్యతిరేకించారు. ఇప్పుడు తమిళనాడు సీఎం హోదాలో కేంద్రంతో విజయ్ ఎలాంటి సంబంధాలను నెరుపుతారు అనేది కీలకమైన ప్రశ్న. ఏ రాష్ట్రమైనా ఆర్థికంగా మనుగడ సాగించాలంటే, సరిపడా నిధులు సమకూరాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. ఇప్పటికే తీవ్ర ఆర్థిక లోటులో ఉన్న తమిళనాడుకు కేంద్ర సహాయం అత్యంత అవసరం. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం కేంద్రంతో కలిసి పనిచేసేందుకు విజయ్ సిద్ధపడతారా లేదా అనేది వేచిచూడాలి. తమిళనాడు సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్నందున, విజయ్‌పై కేంద్రాన్ని వ్యతిరేకించాలనే ఒత్తిడి ఉంటుంది.పాలనపై పట్టు సాధించడరాజకీయాల్లో, పరిపాలనలో హీరో విజయ్‌కు ముందెన్నడూ అనుభవం లేదు. కోట్లాది రూపాయల బడ్జెట్, లక్షలాది మంది ఉద్యోగులు ఉన్న తమిళనాడు బ్యూరోక్రసీని (అధికార యంత్రాంగాన్ని) నడపడం కత్తిమీద సామే. ఎంజీఆర్, జయలలిత, ఎన్టీఆర్ వంటి సినీ దిగ్గజాలు మొదటిసారి ముఖ్యమంత్రులుగా అయినప్పుడు అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో కోర్ టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. తన కార్యాలయంలో (సీఎంఓ) అత్యంత సమర్థులైన, అవినీతి మరకలు లేని రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ నియమించుకున్నారు. వారి సాయంతో కీలక ఫైళ్లను పరిశీలించారు. బడ్జెట్ రూపకల్పన చేయించారు. విజయ్ సైతం ఇలాగే చేస్తారా ? మరేదైనా కొత్త శైలిలో పాలనాపరంగా ముందుకు సాగుతారా అనేది తెలియాల్సి ఉంది. ఇక తమిళనాడు బ్యూరోక్రసీలో దశాబ్దాలుగా డీఎంకే, ఏఐఏడీఎంకే అనుకూల వర్గాలు బలంగా నాటుకుపోయాయి. విజయ్ వారిని ఒక్కసారిగా వేధించకుండా, తటస్థంగా ఉండే అధికారులను ప్రోత్సహిస్తూ క్రమంగా యంత్రాంగాన్ని తన అదుపులోకి తెచ్చుకోవడమే సురక్షితమైన మార్గం.హామీల అమలు ఎలా? అన్నింటికంటే ముఖ్యం విజయ్ ఇచ్చిన హామీల అమలు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు అనేది ఇప్పటికే రూ.8.5 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్ర ఖజానాకు మోయలేని భారంగా మారనుంది. ఈ ప్రజాకర్షక హామీలను అమలు చేస్తూనే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం ముఖ్యమంత్రిగా విజయ్ ముందున్న అత్యంత సంక్లిష్టమైన టాస్క్. రాష్ట్రంలోని కోట్లాది మంది మహిళలకు ప్రతి నెలా రూ.2,500 అందించడం ప్రభుత్వానికి అతిపెద్ద ఖర్చు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదికి 6 ఉచిత ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు కూడా ఇవ్వాల్సి ఉంది. ఇక వ్యవసాయ రుణాల మాఫీ, ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగింపు పథకాలు ఉండనే ఉను.

కుల రాజకీయాలుతమిళనాడు రాజకీయాలను శాసించే కుల సమీకరణాలను హ్యాండిల్ చేయడం హీరోలో ఉంది. ఈ అంశాన్ని సానుకూలంగా మలుచుకొని, కర్ణాటకతో చర్చలు జరిపి కావేరి నదీ జలాల సమస్య పరిష్కారానికి విజయ్ చొరవ చూపుతారా అనేది వేచి చూడాలిప్రజల అంచనాలను వెండితెరపై చూసిన సూపర్ స్టార్ విజయ్‌ను ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టారు. అవినీతి అంతమైపోతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యువత, మహిళలు ఆయనపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ అంచనాలను అందుకోవడం విజయ్‌కు అత్యంత కఠినమైన పరీక్ష. ప్రభుత్వ కార్యాలయాలలోని అవినీతి అనేది ప్రధాన సమస్యగా ఉంది. దీని పరిష్కారానికి విజయ్ ఏవైనా విప్లవాత్మక విధానాలను అమల్లోకి తెస్తారా? అనేది రాబోయే రోజుల్లో తెలిసిపోతుంది. ఐటీ రంగం, తయారీ రంగం, పరిశ్రమల విస్తరణకు టీవీకే కూటమి సర్కారు ప్రోత్సాహాన్ని అందిస్తే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈ విషయంలో విజయ్ సర్కారు ఎలాంటి విధానాలతో ప్రజల ఎదుటకు వస్తుందో వేచిచూడాలి.

## విజయ్ సర్కార్‌కు అన్ని విధాలుగా కేంద్రం సహకరిస్తుంది : దళపతికి మోదీ శుభాకాంక్షలు

**చెన్నై:**ం కూడగట్టడంతో ౦ఎఖ అధినేత చంద్రశేఖర్ జోసెఫ్ విజయ్‌ని ముఖ్యమంత్రిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ నియమించారు. 51ఏళ్ల విజయ్ ఈ ఉదయం 10గంటలకు చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.భుత్వానికి అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.11:01 ాూవీ, 10 మీుఎ మొదటి మూడు సంతకాలు వాటిపైనేతమిళనాడు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్? తొలి విడత ప్రతరాలపై సంతకం చేశారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌పై విజయ్ తొలి సంతకం చ్ఛశారు. తర్వాతయాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్ దస్త్రంపై, మహిళల రక్షణకు ప్రత్యేక దళం దస్త్రంపై మూడో సంతకం చేశారు.10:54 ాూవీ, 10 మీుఎ 2026 (ఝూ)

కమల్ హాసన్ పోస్‌తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్?కు నటుడు, మక్కళ్ నీది మయ్యం అధినేత కమల్ హాసన్ అభినందనలు తెలిపారు. విజయ్? నాయకత్వంలో తమిళనాడు రాష్ట్రం వెలుగొందాలని ఎక్స్?లో పోస్ట్ చేశారు. అలాగే సరికొత్త శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.10:47 ాూవీ, 10 మీుఎ 2026 (ఝూ)టీవీకే కార్యకర్తల సంబరాలతమిళనాడు సీఎంగా విజయ్? ప్రమాణస్వీకారం చేయడంతో టీవీకే కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. మదురైలో ప్రజలకు స్వీడు సీఎంగా విజయ్? ప్రమాణస్వీకారం చేయడంతో టీవీకే ట్లు పంచి బాణసంచా కాల్చారు.10:38 ాూవీ, 10 మీుఎ 2026 (ఝూ)

మరో తొమ్మిది మంది మంత్రులువిజయ్‌తో పాటు మరో 9 మంది వంత్రుల ప్రమాణస్వీకారం చేయిస్తున్నారు గవర్నర్.



మంత్రులుగా ఎన్.ఆనంద్, ఆదవ అర్జున, కేజీ అరుణ్ రాజ్, కేఏసెంగోటియన్, పి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, ఎ.రాజ్‌మోహన్, టి.కె.ప్రభు, ఎస్.కీర్తన ప్రమాణం స్వీకారం చేశారు.10:18 ాూవీ, 10 మీుఎ 2026 (ఝూ)తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారంతమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసారు. విజయ్‌తో సీఎంగా ప్రమాణం గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు.

10:05 ాూవీ, 10 మీుఎ 2026 (ఝూ)విజయ్ ప్రమాణస్వీకారానికి హాజరైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకాసేపట్లో తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హాజరయ్యారు.9:21 ాూవీ, 10 మీుఎ 2026 ెన్నై నెహ్రూ స్టేడియానికి టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ చేరుకున్నారు. కాసేపట్లో తమిళనాడు సీఎంగా ఆయన ప్రమాణం చేయనున్నారు.9:11 ాూవీ, 10 9 మంది మంత్రుల నియామకంపై సీఎంగా నియమితులైన విజయ్ సిఫార్సును తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఆమోదించారు. ఆ తొమ్మిది మందిలో ఎన్.ఆనంద్, ఆదవ అర్జున, కె.ఎ.సెంగోటియన్, ఎస్.కీర్తన, కె.జి.అరుణ్ రాజ్, పి.వెంకటరమణన్, సి.ఆర్.నిర్మల్ కుమార్, ఎ.రాజ్‌మోహన్, టి.కె.ప్రభు ఉన్నారు.

## గన్ గురిపెట్టి, డబ్బులు ఇవ్వమని వేడుకున్న టీచర్.




**లక్నో:** టీచర్‌గా పని చేస్తున్న వ్యక్తి అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఒక చోట దోపిడీకి ప్రయత్నించాడు. గన్ గురిపెట్టిన అతడు డబ్బులు ఇవ్వమని బతిమిలాడాడు. అక్కడి నుంచి పారిపోతుండగా జనం పట్టుకుని పోలీసులకు ని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి 8 గంటల సమయంలో కాజీ సరాయ్ ప్రాంతంలోని కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ)కు ఒక వ్యక్తి చేరుకున్నాడు. తలకు హెల్మెట్ ధరించిన అతడు గ్రిల్ నుంచి సీఎస్సీ ఆపరేటర్ జావేద్ అలీకి తుపాకీ గురిపెట్టాడు. 'నేను చాలా అప్పు చేశాను. నాకు రూ. 10,000 ఇవ్వండి' అని పలుమార్లు వేడుకున్నాడు.కాగా, సీఎస్సీ ఆపరేటర్ జావేద్ అలీ అప్రమత్తం కావడంతో ఆ వ్యక్తి బయటకు పరుగెత్తాడు. అయితే రోడ్డుపై ఉన్న జనం అతడ్ని పట్టుకుని కొట్టారు. ఆ తర్వాత పోలీసులకు అప్పగించారు. వారణాసిలోని భరత్‌పూర్ గ్రామానికి చెందిన గౌతమ్ పటేల్‌గా గుర్తించారు. ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా అతడు పనిచేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు.మరోవైపు పెరుగుతున్న అప్పులు, నెలవారీ వాయిదాల కారణంగా తాను తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నట్లు గౌతమ్ పోలీసులకు తెలిపాడు. అందుకే దోపిడీకి ప్రయత్నించినట్లు అతడు చెప్పాడు. దీంతో నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద ఉన్న పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.తమిళనాడు ముఖ్యమంత్రిగా ౦ఎఖ అధినేత విజయ్ మరికాసేపట్లో ప్రమాణ స్వీకారం చేయనున్న వేళ, చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్దకు నటి త్రిష కృష్ణన్ చేరుకున్నారు. అంతుకుముందు విజయ్ తల్లిదండ్రులు స్టేడియానికి విచ్చేశారు.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.



**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్థ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్థం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్థం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్థుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాథుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్థిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# యెజ్డి రోడ్‌స్టర్‌లో స్పెషల్ ఎడిషన్- టీజర్ చూశారా


ద్విచక్ర వాహన తయారీ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ మాతృ సంస్థ అయిన యెజ్డి మోటార్‌సైకిల్ తన "రోడ్‌స్టర్ యెజ్డి రోడ్‌స్టర్?"లో కొత్త ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ బైక్‌ను మార్చి 3, 2026న విడుదల చేయబోతోంది.యెజ్డి మోటార్‌సైకిల్ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా కంపెనీ కొత్త క్రిప్టిక్ టీజర్ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ అప్?కమింగ్ బైక్ గురించి ఎటువంటి కచ్చితమైన వివరాలను వెల్లడిం చనప్పటికీ, దీని క్యాప్షన్?లో రోడ్‌స్టర్ అనే హ్యాష్‌ట్యాగ్ ఉంది. కంపెనీ ఈ ప్రత్యేక ఎడిషన్ ను నియో-రెట్రో మోటార్‌సైకిల్ ఆధారంగా తీసుకొస్తుందని తెలుస్తోందిఇంకా ఈ టీజర్ ఇమేజ్‌లో నల్లటి ఫుల్-ఫేస్ హెల్మెట్ ధరించిన రైడర్, దాని వైజర్‌పై ఎర్రటి చంద్రబింబాన్ని చూడొచ్చు. అయితే కంపెనీ ఇమేజ్‌లో "ఆ్రఅం ఆంత్' ఖ , ఊ్ం ఖ ంఆఐ్రఅ" అని పేర్కొంది. ఇంకా ఈ యెజ్డి రోడ్‌స్టర్ స్పెషల్ ఎడిషన్ టీజర్?లోని క్యాప్షన్?లను గమనిస్తే "" అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉంది.దీన్నిబట్టి యెజ్డి రోడ్‌స్టర్ ' ప్రత్యేక కాస్మెటిక్ డీటెయిలింగ్, యునిక్ పెయింట్ జాబ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు, ఇది ప్రామాణిక మోడల్ నుంచి భిన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోటార్‌సైకిల్‌లో ఆప్షనల్ యాక్సెసరీలను స్టాండర్డ్‌గా అందించవచ్చు, అయితే కంపెనీ దీనిపై పూర్తి వివరాలు ఇంకా నిర్ధారించలేదు.2025 యెజ్డి రోడ్‌స్టర్ డిజైన్: యెజ్డి రోడ్‌స్టర్‌లో లేటెస్ట్ వెర్షన్?ను ఇటీవలే ఆగస్టు 2025లో ప్రారంభించారు. ఇందులో కాస్మెటిక్ మార్పులు, మెకానికల్ అప్‌గ్రేడ్‌లు ఉన్నాయి. దీనిలో కొత్త రగ్డ్ రియర్ ఫెండర్, మెరుగైన ఎర్గోనామిక్స్ కోసం అప్డేటెడ్ హ్యాండి




ల్‌బార్లు, హెడ్‌ల్యాంప్‌లు టెయిల్‌లైట్‌లతో సహా కొత్త లైటింగ్ ఎలిమెంట్స్, అలాగే కొత్త ఇండ కేటర్లు ఉన్నాయి.ఈ బైక్ క్రోమ్ బెజెల్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ సింగిల్-పాడ్ ఇన్‌స్ట్రు మెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. హ్యాండ ల్‌బార్‌లలో ఖూదీ టైప్-ూా, టైప్-జ ఛార్జింగ్ పోర్ట్‌లు ఉన్నాయి. ఈ మోటార్‌సైకిల్?లో డ్యూయల్-ఛానల్ ాబదీూతో డిస్క్ బ్రేక్‌లు, ట్యూబ్‌లెస్ టైర్‌లతో అల్లాయ్ వీల్స్ అందించారు.2025 యెజ్డి రోడ్‌స్టర్ ఇంజిన్: 2025 మోడల్‌లో అతిపెద్ద మార్పు కొత్త ఆల్ఫా2 334 ఎఎ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్. ఈ ఇంజిన్ 29 ఎప్త్రజూ, 29.8 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మెరుగైన శుద్ధీకరణ, పనితీరు కోసం కంపెనీ ఈ ఇంజిన్‌ను అప్‌గ్రేడ్ చేసింది.హార్డ్‌వేర్ విషయానికొస్తే, ఇది ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కుల ద్వారా సస్పెండ్ చేసిన డబుల్-క్రెడిల్ ఫ్రేమ్‌ను, వెనుక భాగంలో ప్రీలోడ్-అడ్జస్టబుల్ ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది.

# హరిద్ర గణపతి పూజ ఇలా చేస్తే- శుభ ఫలితాలు, సంతాన సౌభాగ్యం కలగడం తథ్యం!

జ్యోతిష శాస్త్రం ప్రకారం నవగ్రహాల్లో గురు గ్రహాన్ని శుభ గ్రహంగా భావిస్తారు. ఒక్క గురువు అనుకూలంగా ఉంటే చాలు మిగిలిన అన్ని గ్రహాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ శుభ ఫలితాలు పొందవచ్చు. కానీ గురు గ్రహం అనుకూలత లేకుండా మిగిలిన ఎన్ని గ్రహాలు అనుకూలంగా ఉన్నా లాభం లేదు. గురు గ్రహ అనుకూలత కోసం గురువును ఆరాధించడంతో పాటు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల శుభ ఫలితాలు పొందవచ్చునని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఆ పరిహారాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



**హరిద్ర గణపతి**

పసుపు రంగు గురు గ్రహానికి ప్రతీక. హరిద్ర అంటే పసుపు అని అర్థం. హరిద్ర గణపతి అంటే పసుపు కొమ్ము గణపతి అని అర్థం. స్వచ్ఛమైన పసుపు కొమ్ము మీద గణపతి ఆకారాన్ని చెక్కి, ఆ గణపతిని పూజించిన గురు గ్రహ అనుగ్రహం కలుగుతాయి. జాతక చక్రంలో గురువు అనుకూలంగా లేని వారు పసుపు కొమ్ము గణపతిని పూజిస్తే వ్యతిరేక ఫలితాల నుంచి విముక్తి కలుగుతుంది.

**హరిద్ర గణపతి పూజ ఎలా చేయాలి?**

పూజామందిరంలో ఎరుపు లేదా పసుపు రంగు వస్త్రం పరిచి దానిపై పసుపుకొమ్ము గణపతిని ప్రతిష్ఠించాలి. పసుపు కొమ్ము గణపతికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మనసులో ఉన్న కోరికను చెప్పుకోవాలి. "ఓం హరిద్ర గణపతాయనమః" అనే మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు జపించాలి. గురు గ్రహ కారకత్వాల్లో సంతాన కారకత్వం ప్రధానమైనది. సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది. ఈ పసుపు గణపతిని పూజించడం వెనుక ఒక కథ ఉంది.

**పసుపు కొమ్ము ఇలా పుట్టింది!**

త్రిపురాసురులనే ముగ్గురు రాక్షసుల లోకకంటకులై ప్రజలను పీడిస్తుండేవారు. చివరకు శివుని చేతిలో వారు ఓడిపోయిన, వారు ముగ్గురు ఏకకాలంలో మరణించేలా వరం ఇవ్వాలని శివుని కోరుకుంటారు. వారి కోరిక ప్రకారం వారిని ఒకే కాలంలో సంహరించే ప్రయత్నంలో నందీశ్వరుడు త్రి శృంగములు కలిగినవాడు కావున ముగ్గురిని తన శృంగముల్లో ఒకే కాలమందు పైకెత్తగా శివుడు తన త్రిశూలంతో వారి ముగ్గురిని ఏక కాలంలో సంహరిస్తాడు. ఈ సందర్భంగా జరిగిన ఒక చిన్న అపశ్రుతి వల్ల నంది మధ్య శృంగం త్రిశూల ఉధృతికి నేల రాలింది. పరమేశ్వరుని వరం వల్ల నేలరాలిన ఆ 'పశువు కొమ్ము', పసుపు కొమ్ముగా మారి తొలి పూజలందుకొనే విఘ్నేశ్వరుని మూర్తి రూపంగా హరిద్ర మూర్తిగా పూజలందుకుంటోంది.

అందుకే మనం ఏ పూజ చేసినా, ఏ వ్రతం చేసినా, ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా ఆరంభంలో పసుపు గణపతిని చేసి పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

శుభానికి ప్రతీక పసుపు కొమ్ము గణపతి

గురుగ్రహం పసుపు వర్ణానికి అధిపతి. పసుపు కొమ్ము గణపతి శుభానికి ప్రతీక కావడం వల్ల మనం ఆరంభించే అర్చనాది కార్యక్రమాలు, ఆధ్యాత్మిక క్రతువులు శుభారంభాన్ని, మోక్ష కారకాన్ని కలుగజేస్తాయి. జ్యోతిష శాస్త్రంలో గురువు జ్ఞాన కారకుడు, సంతాన కారకుడు, గృహ సౌఖ్యం, ఆచారాలు మొదలైన వాటికి సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది.

గురువు అంటే?

గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేవాడని పురాణాలు చెబుతున్నాయి. జీవితంలో ఎదగడానికి, నిర్దేశించుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి అవసరమైన మార్గాన్ని సూచించి, ఆ దిశగా నడిపించేది గురువే. అలాంటి గురువు అనుగ్రహం కోసం దేవతల గురువైన 'బృహస్పతి'ని ప్రార్థిస్తుంటాం.

**వ్యాధుల నుంచి రక్షించే గురు గ్రహం**

గురు గ్రహం ఒక రాశి నుంచి బయలుదేరి తిరిగి అదే రాశికి చేరుకోవడానికి 'పుష్కర కాలం' పడుతుంది. మేధోపరమైన ఉన్నత లక్షణాలను ప్రసాదించే గురువు, కొన్ని రకాల వ్యాధుల బారిన పడటానికి కారకుడు అవుతుంటాడు. జాతకంలో గురువు స్థానం సరిగ్గా లేనప్పుడు కాలేయ సంబంధమైన వ్యాధులు సంక్రమిస్తుంటాయి. ఇక పైకి తెలియకుండా లోలోపల విస్తరించే షుగర్, కేన్సర్ వంటి వ్యాధులు కూడా గురువు అనుగ్రహం లేకపోవడం వల్లనే కలుగుతాయి. ఇలాంటి వారు పసుపుకొమ్ము గణపతిని పూజించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఈ గురువులు పూజనీయులు**

జాతకరీత్యా గురు గ్రహం అనుకూలంగా లేనప్పుడు కలిగే దుష్ఫలితాల బారి నుంచి ఉపశమనం కోసం దత్తాత్రేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, శిరిడీ సాయిబాబా, రామకృష్ణ పరమహంస వంటి గురువులను పూజించడం వల్ల బృహస్పతి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు.

**శివస్వరూపం**

సాక్షాత్తు పరమేశ్వరుని స్వరూపంగా భావించే

# "షుగర్, బీపీ" కంట్రోల్లో ఉండాలా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ అవసరమే. శారీరక శ్రమ దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని సాధారణ వ్యాయామాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండెను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ఒకే రకమైన వ్యాయామంపై దృష్టి పెట్టితే సరిపోతుందని భావిస్తారు. కానీ, ఏరోబిక్, స్ట్రెంత్, బ్యాలెన్స్ శిక్షణ కలయిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!బ్రిస్క్ వాకింగ్ : చాలామంది నడక వల్ల కలిగే ప్రయోజనాలను తక్కువగా అంచనా వేస్తారు. కానీ, రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా నడిస్తే బీపీ అదుపులో ఉండటంతో పాటు చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని చెబుతున్నారు. అలాగే, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందట. రోజు గంటసేపు నడవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా, శరీరంలోని బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ క్రమంలో భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు పాటు నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త సరఫరాను మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని పేర్కొంది.మీకు నిత్యం 'అజీర్తిగా' అనిపిస్తోందా? - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చుట!స్ట్రెంత్ ట్రైనింగ్ : చాలామంది స్ట్రెంత్ ట్రైనింగ్ అంటే కేవలం కండరాలను, బలాన్ని పెంచుకోవడానికి బరువులు ఎత్తడం మాత్రమే అనిపిస్తుంది. కానీ, ఇది రక్తప్రవాహంలో చేరే గ్లూకోజ్?ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో అధిక చక్కెర స్థాయిలు వల్ల



గుండెపై పడే ఒత్తిడి తగ్గుతుందని వివరిస్తు న్నారు. ఈ క్రమంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రమం తప్పకుండా చేసే స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల ూా1జ స్థాయిలు మెరుగుప డతాయని, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.యోగా : యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్కువ తీవ్రత కలిగిన శారీరక కదలికలు, ధ్యానం, శ్వాస నియంత్రణను సమన్వయం చేస్తుంది. తద్వారా మనసుకి, శరీరానికి మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా, బీపీ మందులు వాడే వారికి ఇది ఎంతో సహాయపడుతుంది.హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : ఇందులో కొద్దిసేపు అత్యంత తీవ్రమైన వ్యాయామాలు, ఆ తర్వాత ఎక్కువసేపు తక్కువ తీవ్రత కలిగిన ఎక్సర్?సైజ్?లను మార్చి మార్చి చేస్తారు. ఇలా చేయడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 40 శాతం తగ్గుతుందని చెబుతారు. ఈ క్రమంలో మధుమేహం ఉన్నవారిలో ఈ రకమైన శిక్షణ వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది గుండె ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది.నీటి వ్యాయామాలు : నీటిలో చేసే వ్యాయామాలు కేవలం వినోదం లేదా విశ్రాంతి కోసం మాత్రమే కాదు. అవి మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు. ఎలాగంటే, 45 నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి, రక్తపోటును తగ్గించుకోవచ్చు. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, కేలరీలను కరిగిస్తుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

సోమవారం, మే 11, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 8

## ఈరోజు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళహస్తీశ్వర స్వామిని దర్శించుకొని అనంతరం శ్రీ కాళహస్తి దేవస్థాన పాలక మండలి మా అన్న చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

**శ్రీ కాళహస్తీ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళహస్తీ శ్వర స్వామిని దర్శించుకొని అనంతరం శ్రీ కాళహస్తి దేవస్థాన పాలక మండలి మా అన్న చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ గారిని తన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా మా సొదరులు కొట్టే దేవ,నా మిత్రులు బూశెట్టి అరుణ్ కుమార్,బండి చంద్రశేఖర్,జనసేన నాయకులు తులసి కలవడం జరిగింది.మా అన్న అని కాదు కాని కొట్టే సాయి ప్రసాద్ గారు అదివారం కూడ సెలవు తీసుకోకుండా ఆ శివయ్య దర్శ నం భక్తుల కు ఎటువంటి మండలి మా అన్న చైర్మన్తో ఆటంకం కలగ కుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.గ్రేట్ జాబ్ కొట్టే సాయి ప్రసాద్ అన్నకొట్టే శ్రీహరిజనసేన



## శశి విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్




**తిరుపతి :** బాలాజీ కాలనీ నందు అంబేద్కర్ భవన్లో భాదిత దళిత మహిళా ప్రిన్సిపాల్ మంగ రాణి తో కలిసి అఖిలపక్ష విద్యార్థి,యువజన, ప్రజాసంఘాల జేఏసీ నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల శశి విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ జే. మంగ రాణి కి ముందస్తూ నోటీసులు ఇవ్వకుశీడ అద్దాంతంగా తొలగించిన తీరు కుల వివక్షతో ఉన్నదని తక్షణమే ఆ విద్యాసంస్థల డైరెక్టర్ కిరణ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రాకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు.ఇప్పటి వరకు ప్రిన్సిపాల్ జే. మంగ రాణి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ విద్యాసంస్థల యాజమాన్యం వద్దే ఉంచుకుని వేధింపులకు పాల్పడుతున్నారు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగం తీసేసినందున లేబర్ యాక్ట్ ప్రకారం ఇప్పటివరకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. శశి విద్యా సంస్థల యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక తీవ్ర మనోవేదనతో ఆత్మహత్య ప్రయత్నం కూడా జరిగిందని ఈ ఘటన చాలా బాధాకరమని వాపోయారు. ఈ ఘటనను సంబంధిత పోలీస్ మరియు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శశి విద్యా సంస్థలకు గుర్తింపును రద్దుచేసి డైరెక్టర్ కిరణ్ పై కేసు నమోదు చేయని పక్షంలో విద్యా సంస్థల ఎదుట నిరసన దీక్ష చేపడతామని తెలియజేశారు. అలాగే శశి విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్ట ప్రకారం చదువుతున్న విద్యార్థుల నుండి ఫీజుల దోపిడీ జరుగుతున్నదని వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల రాజకీయ పార్టీ ల రాజకీయ నాయకులు ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, జాతీయ ఓబీసీ విద్యార్థి సంఘశీ నాయకులు విజయ్ ఉత్తరాది, వై. యస్. ఆర్. సి. పి. విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్ కుమార్, యన్. యస్. యూ. ఐ. జిల్లా అధ్యక్షులు శివ భాలాజీ, నేసినల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ సాగర్,సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి గండి కోట సుబ్రహ్మణ్యం, ఈతోడు నాగార్జున, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి హెచ్.లోకేష్,ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సోము శేఖర్ ఆచారి, భారతీయ నిరుద్యోగుల పార్టీ ప్రయత్నం కూడా జరిగిందని అధ్యక్షులు పోతులూరి మాసుమ్ ఇండియా, అంబేద్కర్ భవన్ కన్స్ట్రక్షన్ కమిటీ సభ్యులు రమేష్ బాబు, గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు బి వినోద్ రాథోడ్, వెంకటేష్ నాయక్, నవ సమాజ ఫెడరేషన్ నాయకులు బి. తేజ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్య గుంట గంగమ్మ తల్లికి 'సారే' సమర్పించి, అంబలి పంపిణీ చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు

**తిరుపతి :** ప్రజల ఆరాధ్య దైవం, గ్రామదేవత శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర మహో త్సవాల్లో భాగంగా తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఆదివారం అమ్మ వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు, సారేను సమర్పించారు.అనంతరం భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని భక్తులకు అంబలిని అందజేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా జాతరకు వచ్చే భక్తులకు ఉపశమనం కలిగించేందుకు అంబలి పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు ఎస్ ఈ రవీంద్రయ్య సీపిఓ దేవికుమారి భూసేకరణ అధికారి సుజన ఏపీఓలు, జేపీఓలు, ఏవో శైలజ తదితరులు పాల్గొన్నారు.



## తాతయ్యగుంట గంగమ్మకు వైభవంగా సారే సమర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు

**తిరుపతి :** తుడా కార్యాలయం నుండి ఆలయం వరకు సాగిన సారే ఊరేగింపు తిరుపతి పురవీధుల్లో జాతర సందడి మిన్నంటింది, ఆధ్యాత్మికతకు, సంస్కృతికి అద్దం పట్టింది.తీన్మార్ డప్పులు హోరుతో మారుమోగిన తిరుపతి పురవీధులు. తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, తాతయ్యగుంట గంగమ్మ తల్లి గంగ జాతర పురస్కరించుకుని లోకమాత, తిరుపతి గ్రామ దేవత శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లికి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు అంగరంగ వైభవంగా సారే ను సమర్పించారు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తుడా అధికారులు,ఉద్యోగాలతో కలిసి సారే ను సాంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా తీసుకువెళ్ళి అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు-కుంకు మ,గాజులు మరియు వివిధ రకాల ఫలాలను సమర్పించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ: తిరుపతి పుర ప్రజలందరినీ చల్లగా చూసే కరుణామయి గంగమ్మ తల్లి. ఈ జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది మన సంస్కృతికి ప్రతీక. తుడా అభివృద్ధి పథంలో పయనించాలని, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ తల్లిని ప్రార్థించనని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, ఎస్ ఈ రవీంద్రయ్య, సీపిఓ దేవికుమారి, భూసేకరణ అధికారి సుజన, ఏపీఓలు, జేపీఓలు, ఏవో శైలజ, వారి కుటుంబ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్స్ కార్మికుడు రూకేష్ ఆరోగ్యం విషమం

**తిరుపతి :** 73 రోజులుగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఒత్తిడికి లోనై ఆరోగ్యం క్షీణించింది.వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె. వేణు గోపాల్ఆసుపత్రిలో వెంటిలేటర్పై చికిత్స పొందుతున్న స్విమ్స్ కార్మికుడు రూకేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె. వేణుగోపాల్, 73 రోజులుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవడం వల్లే ఆయన ఆరోగ్యం విషమించిందని పేర్కొన్నారు. పోరాటం ప్రారంభమైన నాటి నుంచి కార్మికుల కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ అన్ని కార్యక్రమాల్లో యాక్టివ్గా పాల్గొంటున్న రూకేష్ ప్రస్తుతం విషమ స్థితిలో వెంటిలేటర్పై చికిత్స పొందుతున్నారని తెలిపారు.గతంలో ఒకసారి బ్రెయిన్ స్ట్రోక్కు గురైన రూకేష్, కోలుకున్న అనంతరం తన కుటుంబ పోషణ కోసం తిరిగి విధుల్లో చేరి పనిచేస్తున్నాడన్నారు. శానిటేషన్ పేరును తొలగించి వార్డ్ బాయ్స్గా కొనసాగించాలి, వేతనాలు పెంచాలి అనే కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరితే తన కుటుంబ జీవన పరిస్థితులు మెరుగుపడతాయనే ఆశతో ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొంటూ వచ్చాడన్నారు.అయితే, కార్మికుల సమస్యల పరిష్కారంపై యాజమాన్యం, టీటీడీ అధికారులు పదేపదే హామీలు ఇస్తూ కాలయాపన చేయడం వల్ల కార్మికుల్లో తీవ్ర ఆందోళన, మానసిక ఒత్తిడి పెరిగిందన్నారు. ఈ క్రమంలో నిన్న రాత్రి విధుల్లో ఉండగానే రూకేష్ తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోవడంతో,, తోటి కార్మికులు వెంటనే అప్రమత్తమై హుటాహుటిన స్విమ్స్ అత్యవసర విభాగానికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం సిఐటియు నాయకులు, కార్మికులు ఆసుపత్రికి చేరుకుని వైద్యులను సంప్రదించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారని చెప్పారు. అలాగే రూకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించినట్లు తెలిపారు.ఇదే విధంగా ఇటీవల కుమారి అనే మహిళా కార్మికురాలు కూడా సమస్య పరిష్కారంపై తీవ్ర ఆందోళనకు గురై గుండె సంబంధిత సమస్యలతో ఆసు పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే అన్నారు. 73 రోజులుగా ఎండనకా, వాననకా కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే యాజమాన్యం, టీటీడీ నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరికాదన్నారు కార్మికుల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని, మరింత ఆలస్యం చేయకుండా కార్మికుల్లో సమస్యలతో ఆసు పత్రిలో చికిత్సనెలకొన్న ఆందోళనకు ముగింపు పలకాలనీ కె. వేణుగోపాల్ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, నాయకులు గోపి, వెంకటేష్, మారిముత్తు, బృందా తదితర కార్మికులు పాల్గొన్నారు.



## అప్పటి నా సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వర్.. ఇప్పుడు ఎమ్మెల్యే..

**విశాఖపట్నం :** ఒకప్పుడు సినీ రంగంలో అసిస్టెంట్ డైరెక్టర్గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈశ్వర్ ప్రజల ఆశీస్సులతో ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా ఎదిగిన తీరు నిజంగా స్ఫూర్తిదాయకం.నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ తో 33 ఏళ్ల తర్వాత విశాఖపట్నం ఎయిర్పోర్ట్లో జరిగిన అనుకోని కలయిక అందరినీ భావోద్వేగానికి గురి చేసింది.తనను తాను పరిచయం చేసుకోగానే ఆశ్చర్యపోయిన రాజేంద్ర ప్రసాద్ గారు..."అప్పటి నా అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వరేనా... ఈనాడు ఎమ్మెల్యేగా!" అంటూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఆనాడు ప్రముఖ దర్శకుడు జు. ఎ. ఎ. సత్యనారాయణ గారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్గా పని చేసిన రోజుల్ని ఇద్దరూ ఆప్యాయంగా నెమరువేసుకున్నారు .సినిమా సెట్స్ నుంచి ప్రజాసేవ వేదిక వరకు సాగిన ఈ ప్రయాణం...వద్ద అసిస్టెంట్ డైరెక్టర్గా కష్టానికి, నిబద్ధతకు నిదర్శనం.



## భీమిలిలో ఘనంగా 11వ ఇంటర్ జోనల్ సీనియర్ జాతీయ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్


**భీమిలి :** యువతి యువకులు చదువుతో పాటు క్రీడలు కూడా నైపుణ్యంతో ఆడితే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది.. ఎమ్మెల్యే కూన రవికుమార్ గారు భీమిలి పట్టణంలో స్థానిక స్టేడియంలో 2026--2027 సంవత్సరానికి సంబంధించిన 11వ ఇంటర్ జోనల్ సీనియర్ జాతీయ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ (పురుషులు మరియు మహిళలు) ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవికుమార్ భీమిలి ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కూన రవికుమార్ గారు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని, రాష్ట్రానికి మరియు దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారుఈ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్లో దేశంలోని వివిధ జోన్ల నుండి పురుషులు, మహిళా జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. క్రీడా ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో క్రీడాకారులతో కళకళలాడింది.స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బగాది వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎచ్చెర్ల ఎంపీపీ చిరంజీవి గారు

**ఎచ్చెర్ల :**

ఎచ్చెర్ల మండలం చినరావు పల్లి గ్రామం జగనన్న లేఔట్ కు చెందిన బగాది వెంకటరమణ మాణిక్యం దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు వివాహ వేడుకలకు హాజరై నూతన జంట భగత్ చంద్ ఆకాంక్షలకు లి లిఎచ్చెర్ల మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ మొదలవలస చిరంజీవి గారు లి ఆశీస్సులు అందజేశారఈ కార్యక్రమ ంలో వారి వెంట స్థానిక సర్పంచ్ దుంప చి న్నారెడ్డి ,నాయకులు మొదలవలస రాజేష్, నేతింటి సత్యనారాయణ, అలుపన బుజ్జి, మొదలవలస సతీష్ కూన కిరణ్ సతీష్, తదిత రులు పాల్గొన్నారు.



# రోజంతా ఎల్లప్పుడూ అలసటగా అనిపించే మహిళలు.. ఇలా చేయాలి..



ఉదయం నిద్రలేచినప్పటి నుంచే అలసటగా అనిపించడం, రోజంతా నీరసంగా ఉండటం, ఏ పని చేసినా త్వరగా శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలను చాలామంది మహిళలు సాధారణంగా తీసుకుంటుంటారు. ఇంటి పనులు, ఉద్యోగ ఒత్తిడి, నిద్రలేమి కారణంగానే ఇలా జరుగుతుందని భావిస్తారు. అయితే నిరంతర అలసట వెనుక శరీరంలో జరుగుతున్న కొన్ని ముఖ్యమైన మార్పులు కారణమై ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, ఒత్తిడి వంటి అంశాలు మహిళల శక్తిస్థాయిలపై తీవ్ర ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌ను కణాలకు చేరవేయడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పడిపోతాయి. దీంతో అలసట, బలహీనత, తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు కనిపిస్తాయి. ముఖ్యంగా భారతదేశంలో మహిళల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉందని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి. తక్కువ స్థాయి ఐరన్ లోపం ఉన్నప్పటికీ అలసట తీవ్రంగా అనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గుర్తించడం కష్టమే..మహిళల్లో నెలసరి సమయంలో రక్తనష్టం జరగడం, గర్భధారణ సమయంలో పోషక అవసరాలు పెరగడం, ఐరన్ అధికంగా ఉన్న ఆహారం తక్కువగా తీసుకోవడం వంటి కారణాల వల్ల ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచిస్తున్నారు. హార్మోన్లు కూడా మహిళల శక్తి స్థాయిలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. నెలసరి చక్రంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల మార్పుల వల్ల అలసట, చిరాకు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పీరియడ్స్‌కు ముందు ఈ లక్షణాలు మరింత ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే థైరాయిడ్ గ్రంథి పనితీరు తగ్గినప్పుడు కూడా శరీరంలో మెటబాలిజం నెమ్మదిస్తుంది. దీనివల్ల అలసట, బరువు పెరగడం, చలి ఎక్కువగా అనిపించడం, ఆలోచనా శక్తి మందగించడం వంటి సమస్యలు వస్తాయి. హైపోథైరాయిడిజం మహిళల్లో ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ ప్రారంభ దశలో లక్షణాలు సాధారణ అలసటలా ఉండటంతో చాలామంది గుర్తించలేకపోతున్నారు.ఒత్తిడి అధికంగా ఉంటే..ఒత్తిడి కూడా మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువకాలం మానసిక ఒత్తిడిలో ఉంటే కార్టిసోల్ హార్మోన్ స్థాయిలు పెరిగి నిద్ర చక్రాన్ని దెబ్బతీస్తాయి. సరిపడా నిద్రపోయినా అలసట తగ్గకపోవడం, రోజంతా శక్తిలేకపోవడం వంటి సమస్యలు దీనివల్ల వస్తాయి. ఐరన్ లోపం, హార్మోన్ల అసమతుల్యత ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అధిక రక్తస్రావం వల్ల ఐరన్ నిల్వలు తగ్గిపోతాయి. మరోవైపు హార్మోన్ల మార్పులు ఆకలి, జీర్ణక్రియ, పోషకాల శోషణపై ప్రభావం చూపుతాయి. దీంతో అలసట మరింత పెరిగే అవకాశం ఉంటుంది. జీవనశైలి కూడా అలసటకు ప్రధాన కారణంగా మారుతోంది. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఆకుకూరలు, పప్పులు, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తక్కువగా తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, సరైన నిద్ర లేకపోవడం వంటి అలవాట్లు శరీర శక్తిని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఈ సూచనలు పాటించాలి..నిరంతర అలసటను తగ్గించడానికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్, థైరాయిడ్ స్థాయిలను పరిశీలించడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఒత్తిడిని నియంత్రించడం, సరైన నిద్రపోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు. వైద్యుల సలహా లేకుండా సప్లిమెంట్లు తీసుకోవద్దని హెచ్చరిస్తున్నారు. నిరంతర అలసటను సాధారణ సమస్యగా తీసుకోవడం సరైంది కాదని ఇది శరీరం ఇచ్చే హెచ్చరిక సంకేతంగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. సరైన సమయంలో కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించడంతోపాటు జీవన నాణ్యతను మెరుగుపరచుకోవచ్చని వారు సూచిస్తున్నారు.

# గర్భధారణ సమయంలో మహిళలకు వచ్చే ముఖ్యమైన సమస్యలు ఇవే..



గర్భధారణ ప్రతి మహిళ జీవితంలో ఎంతో ఆనందకరమైన దశ. అయితే ఈ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకోవడంతో కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇవి తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. అందుకే గర్భధారణ సమయంలో క్రమం తప్పని వైద్య పరీక్షలు, పోషకాహారం, ఆరోగ్యకర జీవనశైలి చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రక్తహీనత, అధిక రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాలను తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం ఇదే విషయంపై నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డేను ఈ సమయంలో నిర్వహిస్తారు. గర్భిణీల ఆరోగ్యం, మాతృ మరణాల తగ్గింపు, సురక్షిత ప్రసవాలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. సరైన వైద్య సేవలు, గర్భధారణ సమయంలో పరీక్షలు, ప్రసవానంతర సంరక్షణ ప్రతి మహిళకు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

గర్భస్థ సమయంలో మధుమేహం..ఇక గర్భధారణ సమయంలో ఎక్కువగా కనిపించే సమస్యల్లో గర్భకాల మధుమేహం ఒకటి. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల శిశువు అధిక బరువుతో పుట్టే అవకాశం ఉండటంతో పాటు ప్రసవ సమయంలో సమస్యలు వస్తాయి. సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం, చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్ తగ్గించడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. వైద్యుల సూచనల మేరకు వ్యాయామం చేయడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు లేదా ప్రీ ఎక్లాంప్సియా వంటి సమస్యలు కూడా కనిపించే అవకాశం ఉంటుంది. ఇది గర్భాశయానికి రక్తప్రసరణపై ప్రభావం చూపి ముందస్తు ప్రసవానికి దారితీస్తుంది. క్రమం తప్పకుండా ప్రీనాటల్ చెకప్‌లు చేయించుకోవడం, ఉప్పు తగ్గించడం, ఒత్తిడిని నియంత్రించడం, శారీరక కదలికలు కొనసాగించడం వంటి చర్యలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

తీవ్రమయ్యే రక్తహీనత..ముఖ్యంగా గర్భిణీల్లో రక్తహీనత సమస్య తలెత్తుతూ ఉంటుంది. శరీరంలో తగినంత ఎర్ర రక్తకణాలు లేకపోవడం వల్ల అలసట, బలహీనత, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆకుకూరలు, పప్పులు, ఐరన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను తగ్గించవచ్చు. అలాగే ఐరన్, ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లను వైద్యుల సూచనల మేరకు తీసుకోవడం అవసరం. అదే విధంగా గర్భధారణ సమయంలో కొన్ని ఇన్‌ఫెక్షన్లు తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. ముఖ్యంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్లు (ఖు×), వైరల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది. పరిశుభ్రత పాటించడం, సరైన టీకాలు వేయించుకోవడం, పాక్షికంగా వండిన ఆహారం తీసుకోకపోవడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చు. అంతేకాకుండా గర్భిణీల్లో ముందస్తు ప్రసవం అనే సమస్య కూడా తలెత్తే అవకాశం ఉంది. 37 వారాలకు ముందే ప్రసవం ప్రారంభమైతే దాన్ని ముందస్తు ప్రసవంగా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో పుట్టిన శిశువులకు అభివృద్ధి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఒత్తిడి, ఇన్‌ఫెక్షన్లు, ధూమపానం, మద్యం వంటి అలవాట్లు దీనికి కారణమవుతాయి. ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, వైద్యుల సూచనలు కచ్చితంగా అనుసరించడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించవచ్చు.గర్భస్రావం జరిగే ప్రమాదం..వీటితో పాటు గర్భధారణ ప్రారంభ దశలో గర్భస్రావం జరగడం కూడా చాలామందిలో ఆందోళన కలిగించే అంశం. అన్ని సందర్భాల్లో దీన్ని పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం ద్వారా ప్రమాదాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. హానికర పదార్థాలకు దూరంగా ఉండటం, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో ఉంచడం, సరైన విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం అధిక వయస్సులో గర్భధారణ, ఊబకాయం వంటి కారణాల వల్ల గర్భధారణ సమస్యలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ సరైన వైద్య పర్యవేక్షణ, క్రమం తప్పని పరీక్షలు, ఆరోగ్యకర జీవనశైలి ద్వారా చాలా సమస్యలను నియంత్రించవచ్చని చెబుతున్నారు

# భోజనం చేశాక ఈ మూడు రకాల గింజలను తినండి.. ఎలాంటి సమస్యలు రావు..



భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ, భారంగా అనిపించడం వంటి సమస్యలు చాలా మందిని వేధిస్తుంటాయి. ముఖ్యంగా ఆయిల్ ఎక్కువగా ఉన్న ఆహారం లేదా భారమైన భోజనం చేసినప్పుడు జీర్ణక్రియ నెమ్మదిగా మారుతుంది. ఇలాంటి సమస్యలకు సహజసిద్ధమైన పరిష్కారంగా సోంపు, వాము, జీలకర్ర గింజలను నమలాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన మోతాదులో ఈ గింజలను తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు పొట్ట అసౌకర్యాలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. భోజనం తర్వాత ఈ మూడు గింజలను నమలడం భారతీయ సంప్రదాయంలో చాలా కాలంగా ఉంది. అయితే దీనికి శాస్త్రీయ కారణాలూ ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. గింజలను నెమ్మదిగా నమలడం వల్ల వాటిలోని సహజసిద్ధమైన సంయోగాలు లాలాజలంతో కలిసి శరీరంలోకి చేరి జీర్ణక్రియను వేగవంతం చేస్తాయని చెబుతున్నారు.జీర్ణ సమస్యలకు అనేక కారణాలు..అసలు భోజనం తర్వాత జీర్ణక్రియ ఎందుకు నెమ్మదిస్తుంది అనే విషయాన్ని పరిశీలిస్తే, అధిక కొవ్వు, రిఫైన్ కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు పేగులు ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. అలాగే ఒత్తిడి, శారీరక కదలికల లోపం, తక్కువ ఎంజైమ్ ఉత్పత్తి వంటి కారణాలు కూడా జీర్ణక్రియపై ప్రభావం చూపుతాయి. ఈ పరిస్థితుల్లో సోంపు, వాము, జీలకర్ర వంటి గింజలు సహజ డైజెస్టివ్ సపోర్ట్‌గా పనిచేస్తాయని చెబుతున్నారు. సోంపు గింజలు గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే అనెతోల్ అనే సంయోగం జీర్ణాశయ కండరాలను సడలించి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. అలాగే లాలాజల ఉత్పత్తిని పెంచి జీర్ణక్రియ ప్రారంభ దశను మెరుగుపరుస్తుంది. అయితే భోజనం చేసిన వెంటనే కాకుండా 5 నుంచి 10 నిమిషాల తర్వాత తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సూచిస్తున్నారు.అజీర్తి, అసిడిటీని తగ్గించే వాము..వాము గింజలు ముఖ్యంగా అజీర్తి, అసిడిటీ, భారంగా అనిపించే వారికి ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాములో ఉండే థైమాల్ అనే సంయోగం గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌ల విడుదలను పెంచి ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఆయిల్ ఎక్కువగా ఉన్న భోజనం చేసిన తర్వాత వాము తీసుకోవడం వల్ల గ్యాస్, కడుపు అసౌకర్యం తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. జీలకర్ర గింజలు జీర్ణక్రియ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి ప్యాంక్రియాస్ నుంచి జీర్ణ ఎంజైమ్‌ల విడుదలను ప్రేరేపించి పోషకాలు శరీరానికి సులభంగా అందేలా చేస్తాయి. అలాగే పేగుల్లో ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించి మలబద్ధకం సమస్యను కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. జీలకర్రను స్వల్పంగా వేయించి తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. వీరు తీసుకోకూడదు..ఈ గింజలను సరైన విధంగా తీసుకోవడం కూడా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొత్తం కలిపి సుమారు అర టీస్పూన్ పరిమాణం సరిపోతుందని సూచిస్తున్నారు. గింజలను మింగకుండా నెమ్మదిగా నమలాలని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల వాటిలోని సహజ రసాయనాలు విడుదలై శరీరానికి ఎక్కువ మేలు చేస్తాయి. అయితే ప్రతి ఒక్కరికీ ఈ అలవాటు సరిపోదని హెచ్చరిస్తున్నారు. +జు=ణ, తీవ్రమైన జీర్ణ సమస్యలు ఉన్నవారు, గర్భిణీలు లేదా కొన్ని ప్రత్యేక మందులు వాడుతున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే ఈ గింజలను తీసుకోవాలి. అధిక మోతాదులో తీసుకుంటే లాభాలకంటే దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఆహార అలవాట్లు కూడా ముఖ్యమే..ప్రస్తుతం ఈ గింజలతో తయారైన డైజెస్టివ్ టాబ్లెట్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, సహజ గింజలను సరైన మోతాదులో తీసుకోవడమే మంచిదని సూచిస్తున్నారు. దీర్ఘకాలికంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార అలవాట్లతో పాటు ఇలాంటి సహజ పద్ధతులను పాటించడం ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత సోంపు, వాము, జీలకర్ర గింజలను అర టీస్పూన్ పరిమాణంలో నమలడం ఒక సులభమైన అలవాటు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడటంతో పాటు గ్యాస్, అసిడిటీ, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# తమకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు

**- ఎస్.ఎస్. ఆర్. దంపతులు**




హైదరాబాదు, మే 10 : : తమకు 45 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ సీనియర్ పాత్రికేయులు ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు ధన్యవాదములు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా బంటుమిల్లి, నెల్లూరు జిల్లా కావలి, చినక్రాక, బాపట్ల జిల్లా బాపట్ల టౌన్, హైదరాబాదులో కొన్ని దేవాలయాలలో పూజలు నిర్వహించి తమ అభిమానులు, బంధు మిత్రులు తమకు ఆశీస్సులు అందచేసిన వారందరికీ ఎస్.ఎస్. ఆర్. దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ గడ్డపై మరోసారి మోడీ గర్జన



సికింద్రాబాద్ : రోజున సికింద్రాబాద్ పరేడు గ్రౌండ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీగారి భారీ బహిరంగ సభకు తరలి వెళ్తున్న గోవిందరావు పేట మండలంలోని పస్త్ర గ్రామ ము నుండి సభకు తరలి వెళుతున్న బిజెపి కార్యకర్తలు .రు.7823 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవము చేయుచున్నారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మార్గ సతీష్ ఆధ్వర్యంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ ,సీనియర్ నాయ కులు రుద్రారపు సురేష్ మండల ప్రధాన కార్యదర్శి పశువుల బాబురావు ,బైరి అశోక్, బూత్ అధ్యక్షులు అజ్మీర జీవిత ,మంత్యనాయక్, నిడివోలు పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తమ్ముడిని పెళ్లి చేసుకున్న అక్క



కర్ణాటక: రక్త సంబంధం మరచి అక్కాతమ్ముళ్లు పెళ్లి చేసుకున్న ఘటన కర్ణాటకలో కలకలం రేపింది. మూడేళ్లుగా ప్రేమించుకుంటున్న చిక్కబళ్లాపూర్కు చెందిన శశికళ, ప్రవీణ్ తల్లులు సొంత అక్కాచెల్లెళ్లు. శశికళకు వేరొకరితో పెళ్లి నిశ్చయమవడంతో.. ప్రవీణ్ పరారై వివాహం చేసుకుంది. రక్షణ కోసం ఆ జంట పోలీసులను ఆశ్రయించింది. తల్లిదండ్రులు ఎంత చెప్పినా.. శశికళ మాత్రం భర్తతోనే ఉంటానని చెప్పింది..

# ప్రేమించిన పాపానికి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై యువకుడి దారుణంగా హత్య

**- కత్తితో 17 చోట్ల పొడిచి హతమార్చిన యువతి బంధువులు**



జవహర్‌నగర్ : జవహర్‌నగర్ ప్రాంతంలో నివాసం ఉంటూ నాలుగేళ్లుగా సీతాఫల్‌మండి ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమిస్తున్న యావన్(23) అనే బీటెక్ 3తీస ఇయర్ చదువుతున్న యువకుడు ఈ విషయం తెలిసిన యువతి తల్లిదండ్రులు ఎన్నిసార్లు హెచ్చరి ంచినా వినకుండా, సీతాఫల్‌మండి ప్రాంతంలో ఉండే తన స్నేహితుడి ఇంట్లో ఉంటూ తరచూ యువతిని కలుస్తున్న యావన్ దీంతో నిన్న రాత్రి మూడు ద్విచక్ర వాహనాలపై వచ్చి యావన్‌పై కత్తులతో దాడి చేసిన ఆరుగురు దుండగులు వారి నుండి తప్పించుకుని బయటికి వచ్చినా వదలకుండా దారుణంగా నడిరోడ్డుపై హతమార్చిన నిందితులు 17 చోట్ల కత్తి పోట్లకు గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన యువకుడు యువకుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# సమీకృత పాఠశాల నిర్మాణం కోసం 800 ఏళ్ల పురాతన శివాలయం కూల్చివేసిన



వరంగల్ జిల్లా : ఖానాపూర్ మండలం అశోక్ నగర్ ప్రాంతంలో 800 ఏళ్ల క్రితం కాకతీయ రాజు గణపతి దేవుడి కాలంలో నిర్మించిన శివాలయం కూల్చివేత రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న శివాలయాన్ని సమీకృత పాఠశాల నిర్మాణం కోసం బుల్డోజర్‌తో కూల్చడం అన్యాయం ఇది తెలంగాణ చరిత్రకు మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్

# ఖైదీతో జైలు సూపరింటెండెంట్ ప్రేమ..పెళ్లి



మధ్యప్రదేశ్ : మధ్యప్రదేశ్లో అరుదైన వివాహం జరిగింది. సత్నా జైలు అధికారిణి ఫిరోజా ఖాతూన్, అదే జైలులో 14 ఏళ్లు శిక్ష అనుభవించిన మాజీ ఖైదీ ధర్మేంద్రను ప్రేమించి పెళ్లి చేసుకుంది. మతాలు, సామాజిక అడ్డంకులను కాదని హిందూ సంప్రదాయంలో వీరు ఒక్కటయ్యారు. జైలులో మొదలైన వీరి ప్రేమకథ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది..

# మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న కుమారుడి వివాహముకు హాజరైనారు

- **నూతన వధూవరులను ఆశీర్వధించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్యం అన్న**





**ములుగు జిల్లా** ఆదివారం తాడ్వాయి మండలం , మేడారం గ్రామ సర్పంచ్ పీరిల భారతి - వెంకన్న కుమారుడు వినోద్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ పెండ్లి కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర , ములుగు మండల యూత్ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , సీనియర్ నాయకులు పల్నాటి సత్యం , పులి నర్సయ్య గౌడ్ , తాండాల శ్రీను , మాజీ సర్పంచ్ మంకీడి నరసింహ స్వామి , ఆత్మ కమిటీ డైరెక్టర్ మద్రి నరేష్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి , రంగరబోయిన జగదీష్ , మండల నాయకులు అనుమాండ్ల రాజీ రెడ్డి , ఆలేటి జైపాల్ రెడ్డి , గండికోట నారాయణ , యూత్ నాయకులు శనిగరపు చిరంజీవి , నూనావత్ శ్రీను , ఎనగంటి నరేష్ , మడకం శోభన్ , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లు గజ్జల రాజశేఖర్ , గజ్జల రాకేష్ , తదితరులు పాల్గొన్నారు

# మహిళా చట్టాలపై అవగాహనతోనే రక్షణ.. ఆకతాయిలను ఎదిరించి నిలవండి

**- జొన్నగిరి ఎస్సై ఎన్,సి, మల్లికార్జున**



**తుగ్గలి మే 10 :-**జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పగిడిరాయి గ్రామ పరిధిలోని మహిళలతో నిర్వహించిన అవగాహన సదస్సు గురించి జొన్నగిరి ఎస్సై ఎన్,సి, మల్లి కార్జున మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయి త్యాలను అరికట్టడానికి మహిళలు తమకు ఉన్న చట్టం రమైన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జొన్నగిరి ఎస్సై ఎన్,సి, మల్లికార్జున పిలుపునిచ్చారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పగిడిరాయి గ్రామంలో యువతకు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జొన్నగిరి ఎస్సై ఎన్,సి, మల్లికార్జున మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో యువత సన్మార్గంలో నడవాలని, సెల్ ఫోన్లలో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. విద్యార్థినులను ఎవరైనా ఆకతాయిలు ఇబ్బంది పెడితే భయపడకుండా ఎదిరించాలని, తక్షణమే డయల్ 100 నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జొన్నగిరి ఎస్సై ఎన్,సి, మల్లికార్జున హెచ్చరించారు. విద్యార్థి దశలో చదువుకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై ఎన్,సి, మల్లికార్జున మహిళలు, ద తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం నిద్ర లేవగానే చాలా సేపటి వరకు నడుము బిగుతుగా ఉంటుందా..



ఉదయం నిద్రలేవగానే నడుము బిగుసుకుపోయినట్టు అనిపించడం చాలామందికి సాధారణ సమస్యగా కనిపిస్తుంది. అయితే ఈ నొప్పి ప్రతిరోజూ కొనసాగుతూ గంటల పాటు తగ్గకపోతే, అది తీవ్రమైన వెన్నెముక సమస్యకు సంకేతం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అంకిలోజింగ్ స్పాండిలైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధి ప్రారంభ లక్షణంగా దీన్ని పరిగణిస్తున్నారు. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం హోల్ బాడీ క్రయోథెరపీ అనే చికిత్సా విధానం ఈ సమస్యతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగించే అవకాశముందని వెల్లడైంది. అంకిలోజింగ్ స్పాండిలైటిస్ అనేది వెన్నెముక, కీళ్లను ప్రభావితం చేసే దీర్ఘకాలిక ఇన్ఫ్లమేటరీ వ్యాధి.వెంటనే వైద్యులను సంప్రదించాలి..ఈ సమస్య ఉన్నవారిలో ఉదయం సమయంలో నొప్పి, బిగుతు, కదలికల్లో ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తాయి. శరీరం విశ్రాంతిలో ఉన్నం ప్పుడు కండరాలు గట్టిపడటం వల్ల ఉదయాన్నే నొప్పి తీవ్రమవు తుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. నిపుణుల ప్రకారం కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఉదయం నడుము నొప్పి గంటకు పైగా కొనసాగడం, ప్రతిరోజూ పునరావృతం కావడం, విశ్రాంతి తీసుకున్నప్పుడు నొప్పి పెరగడం, కదలికలతో కొంత ఉపశమనం కలగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. కుటుంబంలో ఆర్థరైటిస్ చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. యూరోపియన్ మెడికల్ జర్నల్లో ప్రచురితమైన తాజా సమీక్షలో హోల్ బాడీ క్రయోథెరపీ వల్ల అంకిలోజింగ్ స్పాండిలైటిస్ రోగులకు ప్రయోజనం కలగవచ్చని వెల్లడైంది.క్రయోథెరపీతో మెరుగైన ఫలితాలు..మొత్తం 310 మంది రోగులపై నిర్వహించిన ఐదు అధ్యయనాల డేటాను విశ్లేషించగా, ఈ థెరపీ వల్ల నొప్పి, ఉదయపు బిగుతు తగ్గినట్లు గుర్తించారు. అలాగే శరీర కదలికలు మెరుగుపడటంతోపాటు రోగుల జీవన నాణ్యత కూడా కొంత మెరుగైనట్టు అధ్యయనంలో తేలింది. క్రయోథెరపీ అనేది శరీరాన్ని అత్యల్ప ఉష్ణోగ్రతలకు కొద్దిసేపు గురిచేసే చికిత్సా విధానం. సాధారణంగా మైనస్ ఉష్ణోగ్రతల్లో 80 సెకన్ల నుంచి మూడు నిమిషాల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. దీని వల్ల శరీరంలోని ఇన్ఫ్లమేషన్ తగ్గి కండరాలు సడలుతాయి. అయితే ఇది పూర్తిస్థాయిస్పష్టం చేస్తున్నారు.

## ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**-సర్పంచ్ బాదావత్ లచ్చపతి**



**మరిపెడ :**ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఎక్కడ ఏమి జరిగిన సమాచారాన్ని తొందరగా పసిగట్టవచ్చని ఎడ్జెర్ల సర్పంచ్ బాదావత్ లచ్చపతి అన్నారు. ఆదివారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లచ్చపతి మాట్లాడుతూ నేర చరిత్రను అరికట్టడానికి ఉపయోగపడతాయని, ఈరోజు నుండి గ్రామం సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని, గ్రామంలో ఎలాంటి క్రైమ్ జరిగిన పోలీసులకు. ఉపయోగపడుతుందన్నారు. ఈ సీసీ కెమెరాలో గ్రామంలో జరుగుతున్న మంచి చెడు విషయాలను గుర్తించడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు మల్లెపంగు పుష్పాంజలి విజయ్, గ్రామపంచాయతీ కారోబర్ వేణుగోపాలచారి, గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు

## సంఘ సేవకుడు నరేందర్ బాబుకు సత్కారం.



**రంగారెడ్డి జిల్లా గండిపేట్** తలసీమియాతో పోరాడుతున్న పిల్లలకు మద్దతుగా అంకితభావంతో రక్తదానం చేసినందుకు తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ వారిచే గుర్తించబడి, సత్కరించబడటం నాకు ఎంతో గౌరవంగా ఉంది.

41 సార్లు రక్తదానం చేసినందుకు ఖాజా యాజమాన్యం నన్ను అభినందించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోటి రక్తదాతలు చందు, అశోక్‌లతో కలిసి ఈ క్షణాన్ని పంచుకోవడం గొప్ప అదృష్టం.ఈ ప్రాణరక్షక కార్యంలో మమ్మల్ని భాగస్వాములు చేసినందుకు, అవిరామంగా కృషి చేస్తున్న ఖాజా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి రక్తదానం ఒక జీవితాన్ని నిలబెడుతుంది, దానికి గుర్తుగా ఈరోజు నాకు జరిగిన ఈ సన్మానం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో నరేందర్ బాబు తెలియజేశారు.

## జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం..



**రంగారెడ్డి జిల్లా గండిపేట :** బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ తన పుట్టినరోజు సంద ర్భంగా కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ హైదర్ షాకోట్ అనాధఆశ్రమంలో వృ ద్ధులకు, పండ్లు పంపిణీ చేశారు, అనంతరం వారిబాగోగులు తెలుసుకొని కాసేపు వారితో గడి పారు, ఈ కార్యక్రమంలో తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రతిభావంతులకు లయన్స్ క్లబ్ ప్రోత్సాహం

**- మండల టాపర్‌కు ఆర్థిక సాయం, షీల్డ్ అందజేత...**





**డోర్నకల్,మే10 :** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లయన్స్ క్లబ్ డోర్నకల్ మండల అధ్యక్షుడు కందుల నరేష్ పిలుపునిచ్చారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.?మండల టాపర్‌కు ప్రత్యేక పురస్కారం:

బ్రిలియంట్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు నగదు ప్రోత్సాహకంతో పాటు మెమొంటో, బ్యాగును అందజేశారు.మైనార్టీ పాఠశాల,కేజీబీవీ,సెయింట్ ఆగ్నేష్,చిలుకోడు,మోడల్ స్కూల్, లిటిల్ మైండ్,కన్నెగుండ్ల, ములకలపల్లి వంటి వివిధ పాఠశాలల్లో అత్యధిక స్కోరు సాధించిన నిరుపేద విద్యార్థులకు క్లబ్ తరపున ఆర్థిక సాయం అందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కందుల నరేష్ మాట్లాడుతూ.. చదువులో ప్రతిభ చూపే విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ వెన్నుముకగా అండగా ఉంటుందని అన్నారు. ఏవైనా చదువు పరంగా ఇబ్బందులు ఎదురైతే లైన్స్ క్లబ్ దృష్టికి తీసుకురావాలి అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, వక్కంతుల అప్పారావు, మధు కుమార్, విత్తనాల సుధాకర్,రమేష్, బొమ్మన అశోక్, క్లబ్ ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోజువారి దినచర్యలో ఈ చిన్న మార్పులు చేస్తే.. ఎన్నో రోగాలకు చెక్ పెట్టవచ్చు..

ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ జీవితంలో చాలా మంది సరైన జీవనశైలిని పాటించడం లేదు. ఉదయం ఆలస్యంగా నిద్ర లేవడంతోపాటు రోజంతా అన్ని పనులను వేళ తప్పించి చేస్తున్నారు. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌లను టైముకు చేయడం లేదు. రాత్రి పూట ఆలస్యంగా తినడం, లేటుగా నిద్రించడం చేస్తున్నారు. అలాగే రోజంతా గంటల తరబడి కూర్చుని పనిచేస్తున్నారు. శారీరక శ్రమ ఉండడం లేదు. ఇలా అస్తవ్యస్తమైన జీవనశైలి కారణంగా చాలా మందికి అనేక వ్యాధులు వస్తున్నాయి. టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వస్తున్నాయి. కానీ రోజువారి అలవాట్లు లేదా జీవనశైలిలో కొన్ని సులభమైన, స్వల్ప మార్పులు చేసుకుంటే దాంతో ఎలాంటి రోగాలు రాకుండా ముందుగానే నివారించవచ్చు. రోజువారి దినచర్యలో పాటించే కొన్ని అలవాట్లే పెద్ద మార్పులను ఇస్తాయి. అలాంటి అలవాట్ల గురించి వైద్య నిపుణులు వివరిస్తున్నారు.సూర్యకాంతిలో గడపాలి..ఎయిమ్స్‌లో శిక్షణ పొందిన వైద్యుడు డాక్టర్ సౌరభ్ సేథీ భవిష్యత్తులో వచ్చే అనేక వ్యాధులను నివారించేందుకు కొన్ని సులభమైన రోజువారీ అలవాట్లు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించారు. చిన్నచిన్న జీవనశైలి మార్పులు గుండె జబ్బులు, మధుమేహం,



ఊబకాయం, జీర్ణ సంబంధ సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని ఆయన వివరించారు. ఉదయం లేవగానే సూర్యకాంతిలో కొంత సమయం గడపడం అత్యంత ఉపయోగకరం. ఇది శరీరంలోని సర్కేడియన్ రిథమ్‌ను సరిచేసి నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుందని తెలిపారు. అదనంగా విటమిన్-డి ఉత్పత్తికి సహాయపడటంతోపాటు మానసిక ఆరోగ్యంపైనా సానుకూల ప్రభావం చూపుతుందని చెప్పారు.30 నిమిషాల తేలికపాటి వ్యాయామం అవసరం..రోజుకు కనీసం 30 నిమిషాల నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలని ఆయన సూచించారు. దీని వల్ల రక్త ప్రసరణ మెరుగుపడటంతో పాటు గుండె ఆరోగ్యం బలపడుతుందని తెలిపారు. రెగ్యులర్ ఫిజికల్ యాక్టివిటీ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి మధుమేహ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అన్నారు. ఆహారపు అలవాట్ల విషయంలో ప్రాసెస్డ్ ఫుడ్స్, అధిక చక్కెర, ఫాస్ట్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. బదులుగా ప్రోటీన్, ఫైబర్, పండ్లు, కూరగాయలు, సహజ ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ప్రతి భోజనంలో ప్రోటీన్ ఉండటం కండరాల ఆరోగ్యానికి, మెటబాలిజం మెరుగుదలకు సహాయపడుతుందని తెలిపారు. నిద్రపై కూడా ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, కనీసం 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర పొందడం ఆరోగ్యానికి అత్యంత కీలకమని చెప్పారు. సరైన నిద్ర లేకపోతే హార్మోన్ అసమతుల్యత, బరువు పెరగడం, ఒత్తిడి, గుండె సంబంధ సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించారు.నీరు తాగడం ముఖ్యం..నీరు తాగడం కూడా ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజంతా తగినంత నీరు తీసుకోవడం ద్వారా శరీరంలో టాక్సిన్స్ బయటకు వెళ్లేందుకు సహాయపడటంతోపాటు జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యం మెరుగుపడతాయని అన్నారు. డీహైడ్రేషన్ వల్ల అలసట, తలనొప్పి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయని చెప్పారు. డాక్టర్ సేథీ ఒత్తిడి నియంత్రణపై కూడా సూచనలు చేశారు. ధ్యానం, శ్వాసాభ్యాసాలు, కుటుంబ సభ్యులతో సమయం గడపడం వంటి అలవాట్లు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. దీర్ఘకాలిక ఒత్తిడి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను పెంచి అనేక వ్యాధులకు దారితీస్తుందని హెచ్చరించారు. స్మోకింగ్, అధిక మద్యం సేవనాన్ని పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. ఈ రెండు అలవాట్లు గుండె జబ్బులు, క్యాన్సర్, లివర్ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ఆరోగ్యం ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండాలని ప్రతిరోజూ చేసే చిన్న అలవాట్ల సమాహారమే భవిష్యత్తు వ్యాధులు వచ్చే అవకాశాలను నిర్ణయిస్తుందని డాక్టర్ సౌరభ్ సేథీ పేర్కొన్నారు. మందుల కంటే ముందుగా జీవనశైలిని సరిచేసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు.

# ప్లే ఆఫ్ రేసు నుంచి ఆ మూడు జట్లు అవుట్.. ఇక ఆడేది పరువు కోసమే..!



ప్రస్తుత సీజన్‌లో టాప్-4 స్థానాల కోసం ఏడు జట్లు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంటున్న కొద్దీ ప్రతి మ్యాచ్ సెమీఫైనల్‌ను తలపిస్తోంది. అయితే, అభిమానులను నిరాశపరుస్తూ మూడు ప్రధాన జట్లు ఈ పోటీ నుంచి పూర్తిగా తప్పుకున్నాయి. మిగిలిన మ్యాచ్‌లలో ఈ జట్లు కేవలం తమ ఆత్మగౌరవం కోసం, పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానం కోసం మాత్రమే తలపడనున్నాయి.ఢిల్లీ క్యాపిటల్స్ ఆశలు ఆవిరి..అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్‌లో ఘోరంగా విఫలమైంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌లలో కేవలం నాలుగు విజయాలు మాత్రమే నమోదు చేసి, ఏడు మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. గత ఐదు మ్యాచ్‌లలో కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించడం ఆ జట్టు పతనానికి ప్రధాన కారణమైంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిచినా ఆ జట్టు గరిష్టంగా 14 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. ఇది ప్లే ఆఫ్ చేరడానికి ఏమాత్రం సరిపోదు.

ముంబై ఇండియన్స్‌కు తప్పని నిరాశ..

ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఈ ఏడాది కూడా అభిమానులను మెప్పించలేకపోయింది. 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. గణితశాస్త్ర లెక్కల ప్రకారం ముంబైకి ఇంకా స్వల్ప అవకాశం ఉన్నట్లు అనిపించినా, ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడటం, వారి రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల ప్లే ఆఫ్ చేరడం అసాధ్యంగా కనిపిస్తోంది. ముంబై జట్టుకు ఇది వరుసగా మరో నిరాశాజనక సీజన్‌గా మిగిలిపోనుంది.

లక్నో నవాబుల నిష్క్రమణ..

లక్నో సూపర్ జెయింట్స్ కథ కూడా ముగిసిపోయింది. రిషబ్ పంత్ నాయకత్వంలో ఆడుతున్న ఈ జట్టు 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలను మాత్రమే ఖాతాలో వేసుకుంది. వరుసగా రెండో ఏడాది కూడా లక్నో ప్లే ఆఫ్ చేరడంలో విఫలమవ్వడం గమనార్హం. జట్టులోని కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం, నిలకడలేని ప్రదర్శన జట్టు కొంపముంచింది. అయితే, గత మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై విజయం సాధించి, టోర్నీని ౧ంగా ముగించేందుకు లక్నో ప్రయత్నిస్తోంది.

## ఐపీఎల్ హిస్టరీలోనే తొలిసారి ఇలా..

ఆ లిస్ట్‌లో హోరాహోరీ పోరు.. టాప్ లిస్ట్‌లో ఎవరున్నారంటే? ఈ ఏడాది బ్యాటింగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం అత్యధిక పరుగులు చేసిన మొదటి ఐదుగురు బ్యాటర్లలో ముగ్గురు హైదరాబాద్ జట్టుకు చెందినవారే ఉండటం విశేషం. సన్‌రైజర్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 494 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతూ ఆరెంజ్ క్యాప్‌ను తన వద్దే ఉంచుకున్నాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ 475 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. అదే జట్టుకు చెందిన ఇషాన్ కిషన్ 409 పరుగులతో నాలుగో స్థానంలో ఉండటం గమనార్హం.

అవకాశం కోల్పోయిన కేఎల్ రాహుల్..

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరఫున ఆడుతున్న స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకునే సువర్ణావకాశాన్ని తృటిలో చేజార్చుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అతను కేవలం 23 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీనివల్ల అతను 468 పరుగులతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక రాజస్థాన్ రాయల్స్ యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ 404 పరుగులతో ఐదో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు.పర్పుల్ క్యాప్ బౌలింగ్ విభాగంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన అనుభవాన్నంతా ఉపయోగిస్తూ 17 వికెట్లతో అగ్రస్థానంలో దూసుకుపోతున్నాడు.




చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ అన్షుల్ కాంబోజ్ కూడా 17 వికెట్లతో సమానంగా ఉన్నప్పటికీ, మెరుగైన ఎకానమీ రేటు కారణంగా భువనేశ్వర్ పర్పుల్ క్యాప్‌ను దక్కించుకున్నాడు. లక్నో జట్టుకు చెందిన ప్రిన్స్ యాదవ్, గుజరాత్ టైటాన్స్ బౌలర్ కగిసో రబడా చెరో 16 వికెట్లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఢిల్లీ, కోల్‌కతా మధ్య జరిగిన తాజా మ్యాచ్ తర్వాత బౌలింగ్ పట్టికలో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. కోల్‌కతా ఫాస్ట్ బౌలర్ కార్తీక్ త్యాగి రెండు వికెట్లు పడగొట్టి మొదటి పది మంది జాబితాలోకి ప్రవేశించాడు. ప్రస్తుతం అతను 13 వికెట్లతో ఏడో స్థానంలో ఉన్నాడు. లీగ్ దశ ముగిసే సమయానికి ఈ జాబితాలో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది.

# సెంచరీతో దుమ్మురేపిన మహమ్మద్ సిరాజ్

నికోలస్ పూరన్ గొడవకు అసలు కారణం ఇదా.. బాంబ్ పేల్చిన కృణాల్ పాండ్యా

లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగళూరు ఆటగాడు కృణాల్ పాండ్యా బౌలింగ్ చేస్తున్నప్పుడు లక్నో బ్యాటర్ నికోలస్ పూరన్ క్రీజులోకి వచ్చారు. కృణాల్ వేసిన ఒక బౌన్సర్ పూరన్‌ను ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత సింగిల్ తీసి అవతలి ఎండ్‌కు వెళ్ళిన పూరన్, కృణాల్‌తో ఏదో మాట్లాడుతున్నట్లు కనిపించింది. ఇది చూసిన అభిమానులు వీరిద్దరి మధ్య ఏదో గొడవ జరుగుతోందని భావించారు. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా పూరన్ కృణాల్ కాలర్ పట్టుకున్న వీడియో వైరల్ కావడంతో వివాదం మరింత ముదిరింది.కాలర్ పట్టుకోవడం వెనుక ఉన్న రహస్యం..వైరల్ అయిన వీడియోలో పూరన్ కృణాల్ వైపు కోపంగా చూస్తూ ఆయన కాలర్ పట్టుకున్నట్లు కనిపించింది. ఆ సమయంలో లక్నో కోచ్ జస్టిన్ లాంగర్ కూడా అక్కడే ఉండటంతో ఏదో సీరియస్ గొడవ అని అందరూ అనుకున్నారు. కానీ, కొద్దిసేపటికే వారిద్దరూ నవ్వుతూ కౌగిలించుకోవడంతో అసలు విషయం వేరే ఉందని అర్థమైంది. మ్యాచ్ అనంతరం సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లపై కృణాల్ పాండ్యా స్పందిస్తూ ఒక పోస్ట్ పెట్టారు.కృణాల్ పాండ్యా వివరణ..తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పూరన్‌తో ఉన్న ఫొటోను




పంచుకుంటూ కృణాల్ ఇలా రాశారు, “మా మధ్య ఎటువంటి గొడవలు లేవు, కేవలం ప్రేమ మాత్రమే ఉంది. నా సోదరుడు నికోలస్ పూరన్ 100 ఐపీఎల్ మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నిన్ను చూస్తే గర్వంగా ఉంది తమ్ముడు. అన్నట్లు నా బౌన్సర్ ఎలా ఉంది?” అని సరదాగా పేర్కొన్నారు. దీనికి పూరన్ కూడా స్పందిస్తూ, “నువ్వు నా ప్రాణ స్నేహితుడివి, మన మధ్య ఉన్నది కేవలం ప్రేమ మాత్రమే” అని బదులిచ్చారు.

పాత స్నేహమే అసలు కారణం..

నిజానికి కృణాల్ పాండ్యా గతంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో సభ్యుడిగా ఉండేవారు. ఆ సమయంలో పూరన్ మరియు కృణాల్ కలిసి డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకున్నారు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఇప్పుడు కృణాల్ బెంగళూరు తరఫున ఆడుతున్నా, వారి స్నేహం మాత్రం అలాగే ఉంది. మ్యాచ్ ముగిసిన తర్వాత వారు కేవలం సరదాగా ఆటపట్టించుకున్నారే తప్ప అది గొడవ కాదని స్పష్టమైంది. ఈ మ్యాచ్‌లో లక్నో 9 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరుచుకుంది.

# సంక్షోభంలో సాఫ్ట్‌వేర్.. ప్రమాదంలో మైక్రోసాఫ్ట్, మెటాకు చెందిన 23,000 మంది ఉద్యోగులు!




టెక్ ప్రపంచంలో అగ్రగామి సంస్థలైన మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్ తీసుకున్న తాజా నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) రంగంలో పట్టు సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉద్యోగుల కొంపముంచుతోంది. ఈ క్రమంలోనే భారీ పెట్టుబడులు, పెరిగిన వ్యయాలు ఈ సంస్థలను కఠిన నిర్ణయాల దిశగా నడిపించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి ఈ రెండు దిగ్గజ సంస్థలు సుమారు 23,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపే ప్రణాళికలను రూపొందించాయి.సోషల్ మీడియా దిగ్గజం మెటా తన అంతర్గత మెమోలో ఈ ప్రకటన చేసింది. సంస్థలోని మొత్తం సిబ్బందిలో 10 శాతం అంటే సుమారు 8,000 మందిని తొలగించనున్నట్లు పేర్కొంది. మే 20 నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియతో పాటు, సంస్థలోని 6,000 ఖాళీలను కూడా భర్తీ చేయకూడదని నిర్ణయించుకుంది. కంపెనీని మరింత సమర్థవంతంగా, చురుకుగా మార్చే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. మరోవైపు, మైక్రోసాఫ్ట్ తన అమెరికా ఉద్యోగుల కోసం భారీ స్వచ్ఛంద పదవీ విరమణపథకాన్ని ప్రకటించింది. అమెరికాలోని 1.25 లక్షల మంది ఉద్యోగులలో దాదాపు 7 శాతం మంది, అంటే 8,750 మంది ఈ ఆఫర్‌కు అర్హులుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద బైఅవుట్ కార్యక్రమంగా నిలవనుంది.

ప్రస్తుతం టెక్ రంగం మొత్తం ూ× మంత్రం జపిస్తోంది. మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా కొత్త డేటా సెంటర్ల నిర్మాణంతో పాటు జపాన్, ఆస్ట్రేలియాల్లో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడుతోంది. మెటా సైతం ఏఐ భాగస్వామ్యాల కోసం రికార్డు స్థాయి వ్యయం చేస్తోంది. ూ× ద్వారా పెట్టుబడుల భారం తగ్గించుకోవాలని దిగ్గజ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. కృత్రిమ మేధ కోసం చేస్తున్న భారీ ఖర్చులను సమతుల్యం చేయడం కోసం సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాగే తక్కువ మానవ వనరులతో సాంకేతికత ద్వారా ఎక్కువ ఫలితాలను సాధించాలని సాఫ్ట్‌వేర్ సంస్థలు భావిస్తున్నాయి. మారుతున్న మార్కెట్ పునర్నిర్మించాలనుకుంటున్నాయి. టెక్ రంగ మనుషుల కంటే మెషీన్ లెర్నింగ్, ఏఐ మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, రాబోయే రోజుల్లో టెక్ రంగంలో మరిన్ని ఉద్యోగ కోతలు తప్పవనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## క్రెడిట్ కార్డు క్యాష్‌బ్యాక్, రివార్డులపై ట్యాక్స్ ఉంటుందా..?

ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా




పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# రికార్డ్ స్థాయిలో తిరిగి పుంజుకున్న రూపాయి విలువ! 13 ఏళ్లలో తొలిసారి!

భారత కరెన్సీ మార్కెట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. =దీ× తీసుకున్న రెండు దశల కఠిన చర్యలు మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేశాయి. ఈ చర్యల ప్రభావంతో గురువారం రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 93.10 వద్ద ముగిసింది. ఇది దాదాపు 13 ఏళ్లలో అత్యంత భారీ ఒక్కరోజు లాభంగా నిలవడంతో పాటు, రూపాయి-డాలర్ సమతుల్యతను తాత్కాలికంగా మార్చింది. గత కొన్ని నెలలుగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ వచ్చింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ వాణిజ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాల వల్ల 2026 ఆర్థిక సంవత్సరంలో రూపాయి దాదాపు 10 శాతం వరకు పడిపోయింది.మార్చి నెలలోనే అదనంగా 4 శాతం క్షీణించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ సాధారణంగా అనుసరించే డాలర్ విక్రయాలు, వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యలు సరిపోకపోవడంతో, మరింత కఠిన నిర్ణయాలకు దిగింది. ప్రత్యేకంగా బ్యాంకులు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నాయని ఆర్‌బిఐ గుర్తించింది. ఈ ప్రక్రియలో డాలర్‌కు కృత్రిమ డిమాండ్ పెరగడంతో రూపాయి మరింత బలహీనపడుతోంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్‌ను కేవలం 100 మిలియన్ డాలర్లకు




పరిమితం చేస్తూ ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది.ఈ నిర్ణయం వల్ల పెద్ద ఎత్తున డాలర్ పొజిషన్లను తగ్గించాల్సి వచ్చిన బ్యాంకులు, మార్కెట్‌లో డాలర్లను అమ్మడం ప్రారంభించాయి. దాంతో సరఫరా పెరిగి రూపాయి బలపడింది. అయితే ఈ చర్యలతో బ్యాంకింగ్ రంగంపై ఒత్తిడి పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ సుమారు 4 శాతం పడిపోవడం మార్కెట్‌లోని ఆందోళనను ప్రతిబింబించింది. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ మార్పుల వల్ల బ్యాంకులకు వేల కోట్ల రూపాయల నష్టం సంభవించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఆర్‌బిఐ చర్యలు కేవలం తాత్కాలిక జోక్యం కాకుండా, కరెన్సీ మార్కెట్‌లో నియంత్రణను బలోపేతం చేసే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలుగా భావించబడుతున్నాయి. భవిష్యత్తులో గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, మూలధన ప్రవాహాలు రూపాయి దిశను నిర్ణయించనున్నాయి.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక





## డైరెక్టర్ మెహర్ రమేష్‌కు ఇంత పెద్ద కూతురుందా? గ్రాండ్‌గా మోహన ఎంగేజ్మెంట్.

టాలీవుడ్ డైరెక్టర్ మెహర్ రమేష్ ఇంట్లో త్వరలో పెళ్లి భాజాలు మోగనున్నాయి. ఆయన ఒక్కగానొక్క కూతురు మోహన త్వరలోనే పెళ్లి పీటలెక్కనుంది. అనిరుధ్ అనే అబ్బాయితో కలిసి కొత్త జీవితం ప్రారంభించనుంది. ఈ నెల 26న వీరి నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. అయితే 12 రోజుల తర్వాత ఈ ఎంగేజ్ మెంట్ కి సంబందించిన స్పెషల్ గ్లింప్స్ వీడియోను నెట్టింట్లో పోస్ట్ చేశాడు మెహర్.అలా పోస్ట్ చేశాడో లేదో ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. మోహన్ ఎంగేజ్మెంట్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి-సురేఖ, శ్రీకాంత్, సునీల్, నమ్రత-సితార, కేటీఆర్, వెంకటేశ్, వివి వినాయక్ తదితరులు హాజరై కాబోయే వధూవరులని దీవించారు. కాగా ఈ ఏడాది చివరలోనే మోహన-అనిరుధ్ వివాహ బంధం ఘనంగా జరగనుందని తెలుస్తుంది.మెగాస్టార్ చిరంజీవికి దగ్గర బంధువైన మెహర్ రమేశ్.. పూరీ జగన్నాథ్ దగ్గర మొదట దర్శకత్వ శాఖలో పనిచేశాడు. అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన 2002లో రిలీజైన 'బాబీ' సినిమాలో నటించారు కూడా. టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు మోహన త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా ఆమె నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు.ఆ తర్వాత ఎన్టీఆర్ 'ఆంధ్రావాలా'ని కన్నడలో పునీత్ రాజ్‌కుమార్‌తో 'వీర కన్నడిగ' అని తీసి దర్శకుడిగా పరిచమయ్యారు. ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే మహేశ్ 'ఒక్కడు'ని 'అజయ్' పేరుతో కన్నడలో రీమేక్ చేసి మరో సూపర్ హిట్ కొట్టారు.ఇక ఎన్టీఆర్ 'కంత్రి'తో తెటాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు మోహన త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా ఆమె నిశ్చితార్థం గ్రాంటాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు మోహన త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా ఆమె నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు.డ్ గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు.లుగులోకి మెహర్ రమేశ్ ఎంట్రీ ఇచ్చాడు. ఈ సినిమా పెద్దగా ఆడనప్పటికీ ఎన్టీఆర్ అభిమానులకు మాత్రం బాగా నచ్చింది. దీని తర్వాత ప్రభాస్ తో తీసిన బిల్లా మెహర్ కు మంచి పేరు తీసుకొచ్చింది. అయితే ఆ తర్వాత మెహర్ తెరకెక్కించిన ఎన్టీఆర్ శక్తి, వెంకటేష్ షాడో, చిరంజీవి భోళా శంకర్ సినిమాలు ఒకదానికి మించి ఒకటి ఫ్లాప్ అయ్యాయి. ముఖ్యంగా చిరంజీవి ఎంతో నమ్మకంతో భోళా శంకర్ సినిమా ఛాన్స్ ఇచ్చాడు మెహర్ కు. కానీ ఈ సినిమా భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఇచ్చిన దీంతో మెహర్ ప్రస్తుతం సినిమాలేవీ చేయడం లేదు.



## విజయ్‌లో నాకు నచ్చని లక్షణం అదే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ అనూహ్యం విజయం సాధించారు. ఆయన నేతృత్వంలోని టీవీకే పార్టీ 108 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ చారిత్రాత్మక విజయం నేపథ్యంలో, విజయ్ వ్యక్తిత్వం గురించి నటి త్రిష గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. విజయ్, త్రిష 'గిల్లి', 'కురువి', 'లియో' వంటి కొన్ని చిత్రాలలో కలిసి నటించారు. చాలా సంవత్సరాల క్రితం ఒక ఇంటర్వ్యూలో, విజయ్‌లో తనకు నచ్చని ఒక విషయం గురించి త్రిష బహిరంగంగా మాట్లాడింది. ఇప్పుడు అదే విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. 'విజయ్ షూటింగ్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు. షూటింగ్ లేకపోయినప్పుడు కూడా సెట్లో విజయ్ అందరితో మాట్లాడకుండా ఓ మూల కూర్చొని గంటలతరబడి గోడ వైపు చూస్తూ ఉంటాడు. నాకు ఆ మౌనం నచ్చదు.. మొదట్లో అతని నిశ్శబ్దం నాకు భరించరానిదిగా అనిపించింది. దానివల్ల అతనిపై నాకు తప్పుడు అభిప్రాయం ఏర్పడింది. కానీ ఆ తర్వాతే అసలు విషయం తెలుసుకున్నా. కానీ విజయ్ ఒక సైలెంట్ కిల్లర్. 'అతను ఏమీ మాట్లాడకుండానే తన ప్రజెన్స్ తో అందరినీ ఆకర్షించగలడు. విజయ్ నోరు తెరచి ఏమీ చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆయన్ని అందరూ ఇష్టపడతారు. నిజం చెప్పాలంటే 'గిల్లి' సినిమా సమయంలో మా ఇద్దరి మధ్య అంత మంచి అనుబంధం వ్యక్తి విజయ్. అతడితో ఉంటే నాకు చాలా సేఫ్టీగా అనిపిస్తుంది' అని త్రిష చెప్పుకొచ్చింది.ఇవి ఓల్డ్ కామెంట్స్ అయినా విజయ్- త్రిషల రిలేషన్ షిప్ రూమర్ల నేపథ్యంలో మళ్లీ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా త్రిష చెప్పినట్లుగానే ఇప్పుడు విజయ్ రాజకీయ రంగంలో ఒక 'నిశ్శబ్ద' విప్లవాన్ని సృష్టించారు. 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో 108 సీట్లు గెలుచుకుని ఆయన అద్భుతం చేశారు. అయితే, ఆయనకు ఇంకా మెజారిటీ మార్కు (118) రాకపోవడంతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఆలస్యమవుతోంది. అయితే ఇప్పుడీ సమస్య కూడా ఓ కొలిక్కి వచ్చినట్లు

## దడపుట్టించే సైకో క్రైమ్ థ్రిల్లర్ ఇది.. చూడటం మొదలు పెడితే కళ్ళు తిప్పరంతే

:




ప్రస్తుతం ఓటీటీలో సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలదే హవా. భాషతో సంబంధం లేకుండా ఈ జానర్ సినిమాలు, సిరీస్ లను చూసేస్తున్నారు ఆడియెన్స్. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే ఓటీటీ సంస్థలు కూడా ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు, వెబ్ సిరీస్ లను ఆయా భాషల్లోకి అనువాదం చేసి మరీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నాయి. అలా కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చిన ఓ వెబ్ సిరీస్ టాప్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. సాధారణంగా ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ల మూవీస్, వెబ్ సిరీస్ లలో కిల్లర్ లేదా క్రిమినల్ ఎవరన్నది చివరి దాకా రివీల్ చేయరు. కానీ ఈ సిరీస్ లో మాత్రం రెండో ఎపిసోడ్ లోనే సీరియల్ కిల్లర్ ను రివీల్ చేస్తారు. అతను హత్యలు ఎలా చేస్తున్నాడో చూపిస్తారు. అయినా ఈ సిరీస్ ఆసక్తిని కోల్పోదు. ఈ సిరీస్ కథ మొత్తం ఓ సీరియల్ కిల్లర్ కేసు చుట్టూనే తిరుగుతుంది. అతి చిన్న వయస్సులో ముంబై నగరానికి డీసిపి అయిన రీటా ఫెరారియా ఈ కేసును ఒక ఛాలెంజింగ్ గా తీసుకుంటుంది. ఉన్నట్లుండి నగరంలో వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. ఆ హత్యలు కూడా ఒకే పంథాలో జరుగుతుంటాయి. ఓ సీరియల్ కిల్లర్ పోలీసులకు ఒక చిన్న క్లూ కూడా వదలకుండా చాలా పకడ్బందీగా ఈ మర్డర్లు చేస్తుంటాడు.

## విజయ్ దేవరకొండ గుండెలపై కాలు పెట్టిన హీరోయిన్..

టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్, 'రౌడీ' విజయ్ దేవరకొండ పుట్టినరోజు (మే 9) వేడుకలు సోషల్ మీడియాలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన నటిస్తున్న తదుపరి చిత్రాల నుంచి వరుస అప్‌డేట్స్ వస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాయి. ఇందులో భాగంగా, విజయ్ దేవరకొండ హీరోగా రవి కిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ నుంచి 'రౌడీ జనార్ధన' స్పెషల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర పేరు 'రౌడీ




జనార్ధన' అని చిత్ర బృందం ప్రకటించింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో విజయ్ లుక్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంది. గడ్డం పెంచి, మెడలో చైన్ తో, ఒక చేతిలో తుపాకి పట్టుకుని ఉన్న విజయ్ మేకోవర్ చూస్తుంటే, ఈ సినిమా పక్కా గ్రామీణ నేపథ్యం కలిగిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని అర్థమవుతోంది."అనుకున్నది సాధించే వరకు నిద్రపోని రౌడీ జనార్ధన" అనే క్యాప్షన్ ఈ పాత్రను తెలియజేస్తోంది. రాజా వారు రాణి గారు' ఫేమ్ రవి కిరణ్ కోలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ాఎజ) బ్యానర్‌పై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది 14వ చిత్రం (ఎ14). ఇప్పటికే ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. గ్రామీణ రాజకీయాలు లేదా పీరియడ్ డ్రామా నేపథ్యంలో ఈఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని అర్థమవుతోంది."అనుకున్నది సాధించే వరకు నిద్రపోని రౌడీ జనార్ధన" అనే క్యాప్షన్ ఈ పాత్రను తెలియజేస్తోంది. కథ సాగవచ్చని తెలుస్తోంది. ఇందులో కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తుంది.విజయ్ దేవరకొండ పుట్టినరోజు కావడంతో 'రౌడీ జనార్ధన' పోస్టర్ ప్రస్తుతం నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. 'ఖుషి', 'ఫ్యామిలీ స్టార్' వంటి సినిమాల తర్వాత విజయ్ మళ్లీ కంప్లీట్ మాస్ అండ్ యాక్షన్ రోల్ చేస్తుండటంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. కేవలం ఈ సినిమానే కాకుండా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో చేస్తున్న ఎ12 నుంచి కూడా అప్‌డేట్స్ రావడంతో సోషల్ మీడియా అంతా రౌడీ నామస్మరణతో మారుమోగిపోతోంది.

## క్రేజీ హీరోయిన్ సీక్రెట్ లవ్ స్టోరీ.. అతను ఎవరో కాదు..

మనం టీవీ చూస్తున్నప్పుడో లేదా ఫోన్ స్క్రోల్ చేస్తున్నప్పుడో ఏదో ఒక రూమర్ మన కంట పడుతూనే ఉంటుంది. అందులోనూ సినీ తారల పెళ్లి, ప్రేమ విషయాలైతే ఇట్టే వైరల్ అయిపోతాయి. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్న పూజా హెగ్డే, ఇప్పుడు మళ్ళీ వార్తల్లో నిలిచింది.ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, ప్రస్తుతం కాస్త గ్యాప్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గ్యాప్‌ని ఆమె వృధా చేయడం లేదు, తన పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేయడానికి కేటాయిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, పూజా హెగ్డే బాలీవుడ్ నటుడు రోహన్ మెహ్రాతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది.ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, ప్రస్తుతం కాస్త గ్యాప్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గ్యాప్‌ని ఆమె వృధా చేయడం లేదు, తన పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేయడానికి కేటాయిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, పూజా హెగ్డే బాలీవుడ్ నటుడు రోహన్ మెహ్రాతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది.

రోహన్ మెహ్రా ఎవరో కాదు, ఒకప్పటి లెజెండరీ నటుడు వినోద్ మెహ్రా కుమారుడు. వీళ్లిద్దరూ కలిసి రీసెంట్‌గా చాలా ఈవెంట్లలో జంటగా కనిపించారు. మొదట్లో ఇది కేవలం స్నేహం అనుకున్నారంతా, కానీ ఇప్పుడు సీన్ మారింది. తాజాగా పూజా ్వటి లెజెండరీ నటుడు వినోద్ మెహ్రా కుమారుడు. వీళ్లిద్దరూ కలిసి రీసెంట్‌గా చాలా ఈవెంట్లలో జంటగా కనిపించారు. మొదట్లో ఇది కేవలం స్నేహం అనుకున్నారంతా, కానీ ఇప్పుడు సీన్ మారింది. తాజాగా పూజా ఒక ఆధ్యాత్మిక యసాధారణంగా పూజా తన వ్యక్తిగత విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచుతుంది. గతంలో కూడా కొందరు హీరోలతో ఆమె పేరు ముడిపెట్టినా, ఆమె ఎప్పుడూ స్పందించలేదు. కానీ ఇప్పుడు రోహన్‌తో ఆమె క్లోజ్‌గా ఉంటున్న తీరు చూస్తుంటే, ఇది కేవలం పుకారు మాత్రమే కాదు అనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా సినిమాలు లేకపోవడం కూడా ఈ డేటింగ్ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.

సాధారణంగా పూజా తన వ్యక్తిగత విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచుతుంది. గతంలో కూడా కొందరు హీరోలతో ఆమె పేరు ముడిపెట్టినా, ఆమె ఎప్పుడూ స్పందించలేదు. కానీ ఇప్పుడు రోహన్‌తో ఆమె క్లోజ్‌గా ఉంటున్న తీరు చూస్తుంటే, ఇది కేవలం పుకారు మాత్రమే కాదు అనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా సినిమాలు లేకపోవడం కూడా ఈ డేటింగ్ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.



పూజా హెగ్డే


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com